అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



•సంపుటి : 4 •సంచిక : 236 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ సోమవారం 23 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెలదిరే..



## ఆదివారం హైడ్రా వారం

**అక్షరవిజేత హైదరాబాద్ :** హైదరాబాద్ కు ఒకప్పుడు తాగు నీరందించిన జంట జలాశయాల్లో ఒకటైన గండిపేట (హిమాయత్ సాగర్) లో ఫుల్ ట్యాంక్ లెవల్ లో ఆక్రమణల నుంచి.. ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వరకు.. సికింద్రాబాద్ మణెమ్మ కుంటలో కబ్జాల నుంచి కూకట్ పల్లి నల్ల చెరువులో ఆక్రమణల దాకా.. ఆదివారం అంటే హైడ్రా వారంగా మారుతోంది. ఆక్రమణదారుల గుండెలదరగొడుతోంది. ఈ ఆదివారం కూకట్ పల్లి నల్లచెరువులోని ఆక్రమణల పని పట్టింది. వినాయక చవితితో విరామం.. హైడ్రా గత నెల వరకు దూకుడు చూపింది. ఏ రోజు ఎక్కడ బుల్డోజర్ దిగుతుందో అన్న భయంలో కబ్జాదారులు ఉండేవారు. అయితే, ఇంతలో వినాయక చవితి ఉత్సవాలు రావడంతో వెనక్కుతగ్గింది. మధ్యలో సుప్రీం కోర్టులో.. బుల్డోజర్ న్యాయంపై కేసు విచారణ ఉండడంతోనూ హైడ్రా నిదానించింది. గత వారం సుప్రీం కోర్టు తీర్పు వెలువడ్డాక స్పష్టత రావడంతో ఇప్పుడు పూర్తి స్థాయిలో రంగంలోకి దిగింది. ఉరుము లేని పిడుగులా.. హైదరాబాద్ లో ఆదివారం వస్తున్నదంటే హైడ్రా రంగంలోకి దిగుతుందని స్పష్టం అవుతోంది. ఇప్పటివరకూ చేపట్టిన ప్రధాన కూల్చివేతలన్నీ ఆదివారం నాటివే కావడం గమనార్హం. కూకట్ పల్లి నల్ల చెరువులో ఆక్రమణల విషయానికి వస్తే ఈ చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ లో ఏడు ఎకరాలు కబ్జాదారుల పరమైంది. బఫర్ జోన్ లోని 4 ఎకరాల్లో 50 పైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు కట్టారు. ఎఫ్ టీఎల్ లోని మూడు ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి. అయితే, ప్రజలు నివాసం ఉంటున్న భవనాలను మినహాయించి 16 షెడ్లను హైడ్రా కూల్చివేసింది. హైదరాబాద్ ను ఆనుకుని ఉండే సంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే అమీన్ పూర్ మున్సిపాలిటీపైనా హూడ్రా నజర్ పెట్టింది. పటేల్ గూడ గ్రామానికి చెందిన సర్వే నం.12లోని అక్రమ నిర్మాణాలను ఆదివారం నేలమట్టం చేసింది. వాస్తవానికి దీనిపై మూడు రోజుల కిందటే నోటీసులు జారీ చేసింది. ఇక్కడ ఏకంగా 14 విల్లాలను తొలగిస్తోంది. ఇళ్లలో నివాసం ఉంటున్నవారిని ఖాళీ చేయించారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి 164 సర్వే నంబరులోని మూడు అపార్ట్ మెంట్ల కూల్చివేత కొనసాగుతోంది.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-118 మంది లబ్ధిదారులకు 43 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**



**అక్షర విజేత పటాన్చెరు** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 118 మంది లబ్ధిదారులకు మంజూరైన 43 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నరసింహారెడ్డి, వెంకటేష్, రాము, రాజు, సంజీవరెడ్డి, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం వృథా ప్రాజెక్టు కాదని కాంగ్రెస్ ప్రభుత్వమే నిరూపించింది : హరీశ్‌రావు

**అక్షరవిజేత ఎల్లంపల్లి :** ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురై, పెండింగ్ ప్రాజెక్టుగా మిగిలిన ఎల్లంపల్లి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిందన్న విషయాన్ని మరిచిపోతున్నారని విమర్శించారు. పేరుకే బ్యారేజి పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను గాలికి వదిలేశారని అన్నారు.

'ఎఫ్ఆర్ఎల్ 148 మీటర్ల వరకు భూసేకరణ కాలేదు. పునరావాస కాలనీలు పూర్తి చేయకపోవడంతో ముంపులోకి వచ్చిన గ్రామాల తరలింపు జరగలేదు. కరీంనగర్ మంచిర్యాల రాజీవ్ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జ నిర్మించలేదు. 144 మీటర్లకు నీరు చేరితే పాత లోలెవెల్ బ్రిడ్జ మునిగి పోయేది. రాకపోకలు బంద్ అయ్యేవి. మీ హయాంలో ఎల్లంపల్లి బ్యారేజి పూర్తి అయినా పై కారణాల వలన పూర్తి స్థాయిలో నీరు నింపలేక నిరుపయోగంగా ఉండిపోయింది. తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించి, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి, రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు 20 టీఎంసీల నీటిని నింపినం.' అని హరీశ్‌రావు అన్నారు. అది తమ ప్రభుత్వం సాధించిన ఘనత అని పేర్కొన్నారు.

"తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని" అన్నట్టు మీరు అన్ని ప్రాజెక్టులను అప్పగించినట్టు ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిరుపయోగంగా మాకు అప్పగించితే దాన్ని రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చామని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, హై లెవల్ బ్రిడ్జీ, రహదార్ల నిర్మాణం కోసం 2,052 కోట్ల రూపాయలు వెచ్చించిందని పేర్కొన్నారు. బరాజ్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి ప్రాజెక్టును ఒక కీలకమైన 'బ్యాలెన్సింగ్ రిజర్వాయర్' గా మార్చిన తర్వాతనే జలాశయం మీద ఆధారపడిన అన్ని ప్రాంతాలకు నీటిని అందించే పని ప్రారంభం అయ్యిందన్నారు. ఇదంతా జరిగింది తెలంగాణ ఏర్పడిన తర్వాతనే అన్న వాస్తవాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తించకపోయినా కరీంనగర్ రైతాంగానికి తెలుసు అని స్పష్టం చేశారు.

"బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు మీద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేసిన ప్రాజెక్ట్ లో భాగమైన ఎల్లంపల్లి, నంది మేడారం, మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు ఉన్నాయి" అని పొన్నం గారు నిజాయితీగా ఒప్పుకున్నందుకు సంతోషమని హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ చేసినప్పుడు ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా అలైన్మెంట్ మార్చలేదని తాము గతంలో ఎన్నోసార్లు చెప్పామని గుర్తుచేశారు. సలహాల మేరకు ఈ ఆన్ లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచామన్నారు. మీరు ప్రతిపాదించిన ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టులో మొత్తం జలాశయాల నిల్వ సామర్థ్యం కేవలం 14 టీఎంసీలే కానీ.. రీ ఇంజనీరింగ్ తర్వాత 141 టీఎంసీలకు పెరిగిందన్నారు. ఆ పెరిగిన జలాశయాల్లోకి ఈ రోజు నీటిని నింపగలిగారని అన్నారు. అవి ఎల్లంపల్లి నుంచి లిఫ్ట్ చేసినా కూడా మీరు వినియోగించింది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అయిన సదుపాయాలనే కదా అని ప్రశ్నించారు.



ఎల్లంపల్లి అప్పుడు ప్రాణహిత–చేవెళ్లలో భాగంగా ఉండేది. రీ ఇంజనీరింగ్ తర్వాత ఇప్పుడు కాళేశ్వరంలో భాగమైందన్నారు. అవి కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లే అయినా కాళేశ్వరం వ్యవస్థ ద్వారా చేరిన గోదావరి నీళ్లే కదా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతల ప్రక్రియ అర్థం అయితే పొన్నం ఈ రకంగా "ఇవి కాళేశ్వరం నీళ్ళు కావు" అనేవాడు కాదని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంలో ఎత్తిపోతల ప్రక్రియ గురించి కూడా గతంలో అనేక సార్లు వివరించామని.. అయినా అదే పాత పాట పాడుతూనే ఉంటారని అన్నారు. ' పొన్నం మళ్లీ.. మళ్ళీ చెపుతున్నాను. శ్రీరాంసాగర్ వద్ద వరద ఉంటే, నీటి లభ్యత ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు-1, లింకు-2 లో పంపులు నడుపరు.

# ప్రజలకిచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలి

### -సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్.



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సూచికగా పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం పార్టీ కార్యాలయంలో పట్టణ మహాసభ కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత ల అధ్యక్షతన నిర్వహించిన మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇచ్చిన హామీ గాలికి వదిలేసారని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర హామీని తక్షణమే అమలు చేయాలని వారు కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్నారు. ఇవ్వాలని అలాగే ఉపాధి కూలీలకు రోజు వేతనం 400, పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. పట్టణ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని రెండు శాఖల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మొదటి శాఖ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాస్ రెండవ శాఖ కార్యదర్శిగా బొల్లం మమతలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల నాయకులు మర్క సాంబయ్య, దొనుక దర్గయ్య, ఉమ్మ గాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, పొడగంటి ఎల్లమ్మ, పల్లె వెంకటేశ్వర్లు, జిగిజర్ల శ్రీను, యనమల క్రాంతి కుమార్, కిన్నెర నగేష్, రామకృష్ణ, నవీన్ బాబు, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ జాడ మరిచేన...?

**-ఇష్ట రాజ్యాంగ అంగడి సంతలో డంపింగ్**

**-ఇబ్బందులకు గురవుతున్న చుట్టుపక్కల ప్రజలు**

**-డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్లే ఒక నిండు ప్రాణం బలి**

**-ఎవరేమైతే మాకేంటి అన్న తీరుగా మున్సిపల్ అధికారులు**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి** డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా పశువుల సంతలో డంపింగ్ చేస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం లో ప్రతి మంగళవారం జరిగే పశువుల సంతలో డంపింగ్ చేస్తూ




చుట్టుపక్కల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని చెప్పుకొస్తు...ప్రతి మంగళవారం జరిగే సంతకి రైతులు ఎలా రావాలి... సంతకి వచ్చి దుర్వాసనతో ఇబ్బంది పడతు రోగాల బారిన పడల అంటూ ప్రజలు,రైతులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

#### డంపింగ్ యార్డు తో ఇబ్బంది అవుతుందంటున్న తండావాసులు

డంపింగ్ యార్డ్ తో తండావాసులు గత కొద్ది రోజుల నుండి ఇబ్బందులకు గురవుతున్నామని పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పగా... మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో డంపింగ్ చేయడానికి వెళ్ళిన వెహికల్స్ ని ఆపి రోడ్డుపై ధర్నా చేస్తూ మీడియా మిత్రులకు చెప్పగా వారు పలుమార్లు పత్రికల్లో రాస్తే మున్సిపల్ అధికారులు డంపింగ్ యాడికి 20 లక్షలు మంజూరయ్యాయని చెప్పుకొస్తు...డంపింగ్ యార్డు కాంపౌండ్ వాల్ ఎత్తుగా చేస్తామని మీకు ఇబ్బంది కలగకుండా చూస్తామని గత ఎనిమిది నెలల క్రితం చెప్పగా కాంపౌండ్ వాల్ ఏర్పాటుచేయకపోవడంతో యధావిధిగా మళ్లీ చెత్త పోయడానికి వస్తే తండవాసులు రోడ్డుపైకి ఎక్కి వెహికిల్స్ నీ అడ్డుకోవడంతో చెత్త ఎక్కడ పోయాలో తెలియక కంటాయపాలెం రోడ్డు మరియు అంగడి సంతలో పోస్తూ ఉండటం గమనర్హం.

#### డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల ఈరబోయిన రమేష్ మృతి

డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల తొర్రూర్ నుండి కంటాయపాలెం వెళ్లే రోడ్డులో చెత్త పోస్తుండగా చెత్తను డంపింగ్ చేయడానికి తరలించే క్రమంలో ట్రాక్టర్ పై నుండి పడ్డ పాత పరుపు వల్లే తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరబోయిన రమేష్ మృతి చెందాడని అన్నారు. ఇలా ప్రాణాలు పోతున్న కూడా పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు పలుచోట్ల బహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# దసరా ఉత్సవ నిర్వహణ కమిటీ ఏర్పాటు

**అక్షరవిజేత నర్సింహులపేట**
మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎంతో వైభవపేతంగా నిర్వహించే దసరా ఉత్సహాలలో నర్సింహులపేట రెండో స్థానం.అంతటి ప్రచుర్యంపొందిన ఉత్సవ కమిటీ ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు. దాసరోజు నాగేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శి, కాస యాకయ్య,ఉపాధ్యక్షులు కొంపల్లి నరేష్, కోశాధికారి ఆవుల మహేష్, సహాయ కార్యదర్శి మైపాషా,

గౌరవసలహాదారులు
ఎర్ర వెంకట్రామనర్సయ్య
అనుమాండ్ల వెంకటరెడ్డి
గౌని యాదగిరి
గుండాల భిక్షం

గౌరవ అధ్యక్షులు
రేఖా అనిల్
ఆకుతోట నరేష్
కార్యవర్గ సభ్యులు
పైండ్ల అనిల్
నిమ్మల శ్రీను
పొన్నం ప్రభాకర్
పొన్నం సోమేష్
దోమల యాకస్వామి
కొమిరే యాకస్వామి మొదలగువారిని ఎన్నుకోవడం జరిగింది.



# ఏచూరి నిబద్ధతకు నిదర్శనం

### -ఏచూరి కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలో దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి నిబద్ధతకు నిదర్శనమని అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారనీ 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి

# నీటి కుంటలో పడి వ్యక్తి మృతి



**అక్షర విజేత పిట్లం** ప్రమాదవశాత్తు కాలుజారి చిన్న కుంటలోపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పిట్లం మండలంలోని కారేగం గ్రామంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కారేగాం గ్రామనికి చెందిన బేగరీ దశరథం 52 తండ్రి కీర్తిశేషులు మైసయ్య ఎస్సీ మాల కులానికి చెందిన వారు వృత్తి వ్యవసాయం పొలానికి నీరు పెట్టడానికి పని నిమిత్తం నిన్న తేదీ 21 9 24 నాడు ఉదయం 10 గంటల సమయంలో కారేగాం గ్రామ శివారులోని చిన్న కుంట వద్ద గల తన పొలానికి చిన్న కుంట నుండి నీళ్లు పారవేడుతున్నంగా ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి మరణించాడని అని మృతుని భార్య లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం ఎస్సై రాజు తెలిపారు.

# సీసము

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తోలుబొమ్మయనుచు తోచును నిజమిది
యెపుడు వెడలిపోవు నెవరికెరుక
అంద మున్నదనుచు నారాట మేలొకో
కాలిబూడిద యగు కాటిలోన
ఎన్ని యున్ననేమి యేనాటి కైనను
మరణమునకె మైత్రి మరువరాదు
నాది నాది యనుచు నరులెల్ల పలికేరు
వెళ్లిపోవు నపుడు వెంటరారు



తేటగీతిజి
మదిన కొలిచెద నెప్పుడున్ మరువకుండ
పూలు పండ్లను బెట్టి నీ పూజ సేతు
భక్త జనులను బ్రోచుచు ముక్తినొసగు
ధరణి శ్రీశైల మల్లయ్య! దండమయ్య!

**బండి మల్లికార్జున్**
**వికారాబాద్**

# నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా సంతోష్ కుమార్

**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలకేంద్రంలోని శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి ఆలయంలో మండల విలేకరులు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నాగేష్, గురు ప్రసాద్,అధ్యక్షులు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు వై. తిమ్మప్ప,దేవేంద్రప్ప, ప్రధానకార్యదర్శి:అశోక్,
సహాయ కార్యదర్శులు:మహేంద్ర,నాగేంద్ర, కోశాధికారి:జీవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో గోనిపాటి వెంకటేష్, సురేష్ గౌడ తదితరులు పాల్గొన్నారు .



# రాష్ట్రంలోని నిరుద్యోగ ఉద్యమ కళాకారులను ఆదుకొని వారికి ఉద్యోగాలు కల్పించాలి

**-తెలంగాణ రాష్ట్ర కళాకారుల నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు**

**-మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10సంవత్సరాలైనా నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించకుండా వారికి తీరని అన్యాయం జరిగిందని ఆదివారం జానపద కళాకారుల వికారాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో కళాకారుల నిరుద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఆత్మీయ అతిథులుగా పి ఆనంద్ మాదిగ, రాష్ట్ర నాయకులు అనువాజ్ వెంకటేశం ,హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గం స్పందించి తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా మా వంతు ఖమ్మంలో జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకొని మా వంతుగా కొంత వరద బాధితులకు నిధులు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు మమత, అంజిలప్ప, కృష్ణ, శ్రీనివాస్, పెంటప్ప, విజయ్, రాజశేఖర్, అనిత, రేణుక నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు చైన్లు దొంగతనం చేసిన నిందితుడు అరెస్టు చేసిన పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** నిందితుని వివరాలు వేపంచ షణ్ముఖ రెడ్డి తండ్రి అప్పారావు, వయస్సు 24 సంవత్సరములు, మద్దిలపాలెం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్.కేసు యొక్క వివరములు సిద్దిపేట ఏసిపి జి.మధు తెలియపరుస్తూ పై నిందితుడు తన అవసరాలకు జల్సాలు చేయడానికి డబ్బులు లేనందున బంగారం దుకాణంలో దొంగతనం చేసి బంగారం ఇతరులకు అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నిర్ణయించుకునీ. 18 తారీకు-09 నెల-2024 నాడు హైదరాబాద్ తన స్నేహితుడి వద్ద మోటార్ సైకిల్ అవసరం ఉన్నదని నెంబర్ టీఎస్07ఎఫ్ -8689 గల దానిని తీసుకుని హైదరాబాదులో బంగారం షాప్ లో దొంగతనం చేస్తే వెంటనే పట్టు పడతానని భయపడి.

అదే మోటార్ సైకిల్ తో సిద్దిపేటకు వచ్చి సిద్దిపేట లాల్ కమాన్ సమీపంలో ఉన్న నయీం మియా బంగారం షాపులోకి వెళ్లి బరువు ఎక్కువ ఉన్న చైన్లు చూపించమని అడగగా షాపు యజమాని ఒక ట్రేలో ఐదు బంగారు చైన్లు పెట్టగా అవి చూస్తున్నట్టు నటించి ట్రైతోయుక్తముగా బంగారు చైన్లు దొంగలించుకుని పక్క సంధిలో పెట్టిన తన మోటార్ సైకిల్ తీసుకుని హైదరాబాద్ వైపు వెళుతుండగా టోల్గేట్ వద్ద టోల్గేట్ సిబ్బందిని చూసి పోలీసులు అనుకొని మోటార్ సైకిల్ ని అతివేగంగా నడపగా కింద పడిపోయాడు,

రక్త గాయాలైనాయి టోల్గేట్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి పంపించినారు. అదే బైక్ తో ప్రజ్ఞాపూర్ కు వచ్చి ప్రజ్ఞాపూర్ కనకదుర్గ పార్కింగ్ సెంటర్లో.బైక్ను పార్క్ చేసి షర్టు విప్పి బ్యాగులో పెట్టి తన బ్యాగులో ఉన్న వేరే షర్టును వేసుకొని దొంగలించిన బంగారు గొలుసులు షర్టు జేబులో వేసుకుని బస్సు ఎక్కి హైదరాబాద్ వెళ్ళినాడు. బంగారం హైదరాబాదులో అమ్మితే పట్టుబడతానని అనుమానంతో కరీంనగర్ లో అమ్ముదామని 21 తారీకు-09-నెల2024 ఉదయం ప్రజ్ఞాపూర్ కు వచ్చి పార్కింగ్ లో పార్కు చేసిన మోటార్ సైకిల్ తీసుకుని కరీంనగర్ వైపు వెళ్లుచుండగా. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మరియు సిబ్బంది అధికారులు సిబ్బంది సీసీ కెమెరాల ఫుటేజ్ మరియు టెక్నాలజీ ద్వారా నిందితుని కదలికలు గమనించి రంగీలా దాబా చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గమనించిన పై నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని విచారించగా ఐదు బంగారు చైన్లు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు.

నిందితుని వద్దనుండి రికవరీ చేసిన వాటి వివరాలు బంగారు చైన్లు ఐదు, అందాజా 8 తులాలు దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ దొంగతనం చేసినప్పుడు ధరించిన రెడ్ షర్టు పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్.

పై నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది సుధాకర్ రెడ్డి , ప్రశాంత్, యాదగిరి, ప్రవీణ్, లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ అభినందించారని త్వరలో రివార్డు అందజేస్తారని ఏసీపీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ మధు మాట్లాడుతూ విలువైన షాపు యజమానులు ప్రతి షాపులో మరియు చుట్టుపక్కల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు సీసీ కెమెరాలు ప్రజల రక్షణకు ఎల్లవేళలా 24 ఎక్స్7 పనిచేస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టడం సులువుతోందన్నారు. ప్రతి షాపు యజమాని తప్పకుండా సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. బంగారం ఇతర విలువైన షాపులకు ఎవరైనా అనుమానాస్పదంగా వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు.మరియు వచ్చిన వ్యక్తులు ఏం చేస్తున్నారో వారి యొక్క కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు.

# ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడినటువంటి తీరు బాధ్యత రాహిత్యం

**-రాడార్ స్టేషన్ నిర్మాణంతో వికారాబాద్ జిల్లా కు ఏమీ అభివృద్ధి జరుగుతుందో చెప్పాలి**

**-ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్, రామన్న మాదిగ, మల్లేష్, శ్రీనివాస్ గౌడ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు వికారాబాద్ జిల్లా ప్రజలకు నచ్చలేదని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన ఇందిరా పార్కు వద్ద సేవ్ దామగుండం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ జిల్లా నుండి బయలుదేరిన మద్దతుదారులను ఉద్దేశించి వై మహేందర్ మాట్లాడుతూ దామగుండం సమస్య పైన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టు మీద ఎలాంటి సమాచారం లేకుండా ప్రెస్ మీట్ పెట్టి వికారాబాద్ జిల్లా ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడడం సరైనది కాదని మండిపడ్డారు. 12 లక్షల చెట్లు పోతున్నట్లు నేవీ అధికారులు కోర్టుకు సబ్మిట్ చేసిన డాక్యుమెంట్లు పబ్లిక్ నోటీసు ఒకసారి పరిశీలన చేసుకోవాలని అన్నారు.గొర్లు బర్లు మేకలు పోయి అడవులను నాశనం చేస్తున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో పశువులు అడవుల్లో మేత మేయకుంటే ఎక్కడ మేయాలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సమాధానం చెప్పాలని మండిపడ్డారు.

ఈ ప్రాజెక్టును ఇంత అడవిని విధ్వంసం చేసి 12 లక్షలు చెట్లను కొట్టి వేసి ఇక్కడే పెట్టాల్సిన అవసరం ఏమిటో చెప్పలేదని అన్నారు. వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ తో వికారాబాద్ జిల్లాకు స్థానిక ప్రజలకు ఏమి ఉపయోగం జరుగుతుందో చెప్పకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ఇందిరా పార్క్ బయల్దేరిన వారిలోయం శ్రీనివాస్, ముదిరాజ్, సుబానయ్య, రాజేష్ ముదిరాజ్, సుభాష్, రవి యాదవ్, ప్రవీన్ , మహేష్, మాణిక్యం ,శంకర్ నాయక్, శ్రీకాంత్, రమేష్ కుమార్ పూడూర్ గ్రామ ప్రజలు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఆటల పోటీల నిర్వహణ



**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛతాహి సేవ అనే కార్యక్రమంలో భాగంగా ఆట పాట అనే అంశంపై శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది నిరంతరం శ్రమజీవులుగా శ్రమిస్తుంటారని వారి శ్రమకు గుర్తింపు కౌన్సిల్ మరియు మున్సిపల్ కమిషనర్ వారిని ప్రోత్సహిస్తూ ఆటపాట అనే కార్యక్రమంతో వారిని ఉత్సాహపరుస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

ఇట్టి కార్యక్రమానికి పట్టణంలోని స్థానిక 16 అవార్డు కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ తండ్రి అయిన కీ !!శే!! బర్ల రాములు రిటైర్డ్ టీచర్ జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ డైవర్స్ స్వీపర్స్ డోర్ టు డోర్ వర్కర్స్ డ్రైన్ క్లీనర్స్ ఎర్ర చెరువు కట్ట పైన సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత ఆధ్వర్యంలో ఆటలు ఆడడం జరిగింది. మరియు జవాన్ వైఎస్ డ్రైవర్స్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.ఇట్టి మ్యాచ్ లో జవాన్స్ పై డ్రైవర్స్ గ్రూపు విజయం సాధించడం జరిగింది.ఇట్టి మ్యాచ్లో మంచి ఆట ప్రదర్శన చూపించిన క్రీడాకారులు జవాన్ భాను శివ మరియు డ్రైవర్ నాగరాజు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు డ్రైవర్ల విజయానికి దోహదపడిన డ్రైవర్ నాగరాజుకి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ప్రకటించడం జరిగింది.

అందరి సమిష్టి కృషితో పారిశుద్ధ్య కార్మికులు పని ఒత్తిడి తగ్గించుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించగలి సిద్దిపేట పురపాలక సంఘం పారిశుధ్య కార్మికుల తరఫున మున్సిపల్ ఛైర్పర్సన్,కమిషనర్, వైస్ చైర్మన్ కి ,కౌన్సిల్ కి సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత కి మరియు 16వ వార్డ్ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**-ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్'**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని కొండల మధ్య ఉన్న దామగుండం అటవీ భూములను రాడార్ స్టేషన్ కోసం భారత నావికాదళానికి కేటాయించడాన్ని నిరసిస్తూ ఆదివారం సేవ్ దామగుండం పేరిట హైదరాబాదులో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసనలో ప్రొఫెసర్, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ తో కలిసి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి లు మద్దతు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తే, వికారాబాద్ అడవుల్లో సహజ వనరులు కోల్పోవడం, ఆహ్లాదకర వాతావరణం కోల్పోవడం, వన్యప్రాణుల మనుగడకు ముప్పు కలగడం వంటి సమస్యలు ఏర్పడుతాయాని గ్రహించిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 3000 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి 10 సంవత్సరాలు నిరాకరించిందని గుర్తు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న దామగుండం లో రాడార్ స్టేషన్ ని నిర్మించరాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వికారాబాద్ జిల్లా మీద ఏమాత్రం ప్రేమ ఉన్న రాడార్ ఏర్పాటును అడ్డుకోవాలని అన్నారు.

# దేవి నవరాత్రుల ఉత్సవాల కమిటీ అధ్యక్షునిగా జంగం మల్లయ్య గౌడ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలకు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా జంగం మల్లయ్య గౌడ్ ఉపాధ్యక్షుడిగా గుండుమల్ల ఆనంద్ ప్రధాన కార్యదర్శి బోలసాని బాల్ రెడ్డి, కోశాధికారిగా మందుల శంకర్ కార్యవర్గ సభ్యులు మాలే రఘు వెన్న చెట్టి అంజులయ్య కురుంపల్లి నర్సింలు షాబాద్ శ్రీనివాస్ అవుసల విజయ్ కుమార్ గోపాల్ నాయక్ ఏం కంటి యాదయ్య వెన్నచటి వెంకటేష్ పోటి చంద్రయ్య పసుల మల్లయ్య గాదె మొగులయ్య మేరుగు నరేష్ పి చిన్నయ్యలి సలహాదారులు ఏ రాములు భీమ్ సింగ్ చవాన్ కావలి నరసింహులు గాదే రామయ్య వాడేలా బాలచంద్రయ్య కే రాంజీ మాలే రామచంద్రయ్య వాడేలా కిష్టయ్య ధ్యానముని నర్సింలు నీల రాఘవేందర్ అధ్యక్షుడు మాట్లాడుతూ 3 అక్టోబర్ నుండి13 అక్టోబర్ వరకు ఉత్సవాలు నిర్వహించడం, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విలాకలో పిఆర్ఓ పెత్తనం.

**-మాజీ మంత్రి చేస్తున్న తప్పిదమే ఎమ్మెల్యే చేస్తున్నారా...**

**-పిఆర్ఓ చెప్పిన వారి జర్నలిస్టులా.!**

**-వర్కింగ్ జర్నలిస్టులను పక్కకు నెట్టి.**

**-మోచేతు నీళ్ల తాగి జర్నలిస్టులకు ప్రాధాన్యత నా.?**

**-దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు డీ.రవి ప్రసాద్**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మెగారెడ్డి విలాకలో పిఆర్ఓ పెత్తనంతో. వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గతంలో మాజీ మంత్రిగా పనిచేసిన వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన తప్పిదమే వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి కూడా తప్పిదం చేస్తున్నారా పిఆర్ఓ చేసే తప్పిదం వల్ల ఎమ్మెల్యేకు తీవ్ర విమర్శలకు దారి తీస్తుందా. అని దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రవి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ప్రతిష్ట దిగజార్చే విధంగా పిఆర్ఓ పద్ధతి ఉందని ఆయన తీరే ఎమ్మెల్యేకు కష్టాలు కొలిచచ్చే విధంగా ఉన్నాయని.

ప్రస్తుత పరిస్థితికి వస్తే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మారిన అదే తీరు, అదే జోరు

వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి అభివృద్ధి పథంలో ఒక అడుగు ముందుకు సాగుతున్నా ఆయన నమ్మిన ఒక పిఆర్ఓ మాత్రం ఎమ్మెల్యే దగ్గర జీతం తీసుకుంటూ ఆయన ప్రతిష్ట కంటే తన ప్రతిష్టే ఎక్కువగా భావిస్తూ ఎమ్మెల్యే ను కలవాలని వచ్చే విలేకరులను అడ్డుకుంటూ తన ఇష్టానుసారంగా వ్యవహరించడం తను చెప్పిందే వేదం అనే భావనలో పి ఆర్ ఓ పనితీరు కనిపిస్తా ఉంది. స్థానిక అసెంబ్లీ ఎన్నికలలో మేఘారెడ్డిని ఓడించాలని తహ తహలాడిన ఓ వర్గం విలేకరులకు తనకు భజన చేసే దళారి విలేకరులకు వత్తాసు పలుకుతున్నాడు, వార్తలు రాయమని పోస్టులు పెట్టడం తెలుసు కానీ వార్తలు రాసేవాడే నిజమైన జర్నలిస్టు అలాంటి వాళ్లను గౌరవించుకోవడం తెలియదా ఈ పి ఆర్ ఓ కు ఇలాంటి బాగోతాలే కదా మాజీ మంత్రిని కొంపముంచింది, ఈపిఆర్ఓ ను కట్టడి చేయకుంటే రానున్న రోజులలో ఇది ఎమ్మెల్యే మేఘా రెడ్డికి నష్టం వాటిల్లే పరిస్థితి. చిన్న పత్రికలు,పెద్ద పత్రికలు ప్రజాక్షేత్రంలో సమానమేనని గౌరవ హైకోర్టు తీర్పు ఇచ్చిన దానిని బేఖాతరు చేస్తూ వారికి నచ్చిన జర్నలిస్టులకు అన్ని విషయాలలో లాభం చేకూరుస్తూ జర్నలిస్టుల మధ్యల చిచ్చుపెట్టే పి ఆర్ ఓ వ్యవహారానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టి కేంద్రీకరించి తెరదించాలని ప్రభుత్వాలు ఎన్ని మారినా. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏమో చెప్పేది శాసనం. ఏ అధికారైన ఏ ప్రజా ప్రతినిధి అయిన మాయ చేసి తమ బుక్ లో వేసుకోవడమే దళారి విలేకరుల పనితీరు అని అన్నారు ప్రజాక్షేత్రంలో అటు ప్రజలను ఇటు ప్రభుత్వాలను చైతన్యం చేసే వార్తలు కానీ కథనాలు కానీ ఏమైనా రాస్తారా అంటే అది రాయరు. అచ్చిక పుచ్చికలు చిట్టి తప్పుదోవ పట్టించడమే ఆ దళారీల విలేకరుల పని ప్రభుత్వాలు పేద జర్నలిస్టుల కోసం ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాలను గతంలో లబ్ధి పొందిన విలేకరులకు రిటైర్డ్ ఎంప్లాయిలకు ఆర్థికంగా బలోపితమైన విలేకరులకు విలేకరులకు సంబంధం లేని తమ బంధువులకు కోసం ఫైనల్ వచ్చేసి ఇళ్లస్థలాలను తమ ఖాతాలో వేసుకొని మాజీ మంత్రి వ్యవసాయ శాఖ నిరంజన్ రెడ్డిని సబుదవ పట్టించారు ఈ మీడియా ముసుగులో ఉన్న దళారుల విలేకరుల నైజం ఒక్క విలేఖరికి నాలుగు లేదా ఐదు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారు సమయం వచ్చినప్పుడు ఆజారాలతో సహా ముందుకు వస్తామని అన్నారు గత పాలకుల వ్యవహారం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు వీరి లక్ష సాధనలో ఎదుటివారిని ఎంతటి మంత్రులైన ఎమ్మెల్యేలైనా అధికారులనైనా ప్రజా ప్రతినిధులైన వారిని తప్పుదోవ పట్టించడమే ఇది పని ఎమ్మెల్యే పక్కనే విఆర్ఓ గాఉండడంతో తాను చేసింది నాట్యం వాడు పాడిందే పాట అన్న చందాన గా వివరిస్తూ ఎమ్మెల్యే పరువు ప్రతిష్టాన్ని బజారు పాలు అవుతున్న కొందరు తెలిసి తెలియనట్టు నటిస్తూ అలాంటి జర్నలిస్టులకు మోచేతి నీళ్లు తాగుతూ పబ్బం కలిపే వాళ్ళు కూడా అధికంగా అయ్యారు. అప్లికేషన్ తో సంబంధం లేకుండా జనరల్ వర్కింగ్ జర్నలిస్టులకు వనపర్తి ఎమ్మెల్యే న్యాయం చేసే విధంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది కొందరు చెప్పులు మాటల వల్ల ఏఆర్ఓ పెత్తనం వల్ల వర్కింగ్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ తరపున స్థానిక ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేస్తున్నాము.

# మరిపెడ లో గంజాయి పట్టివేత




**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలో అక్రమంగా 2.3 కిలోల ఎండు గంజాయిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసినట్లుగా మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు శనివారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి వద్ద మరిపెడకు చెందిన లూనావత్ ప్రవీణ్ వాంగ్డోత్ యశ్వంత్ సాయి మహబూబాబాద్ నుంచి మరిపెడకు బైక్ పై గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు వివరించారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. సిఐతో పాటు ఎస్సై సతీష్ గౌడ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టుడు ఏచూరి

**-జోహార్ కామ్రేడ్ సీతారాం ఏచూరి. -ప్రపంచ కమ్యూనిస్టు మేధావి ఏచూరి.**

**- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు.**

**-మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళులర్పించడం.**

**-ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం కామ్రేడ్ సీతారాం ఏచూరి సాస్మరణ సభ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు.

జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం. విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.

1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్ మహాసభలోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు.

1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు. ఆ పార్టీ అధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుధీర్ఘకాలం సంపాదకులుగా పనిచేశారు. ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాదం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి కమ్యూనిస్టు మేధావి కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయనకు నిజమైన నివాళి ఉన్మాదంపై పోరాటం చేయడమే అని వారన్నారు.స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.లి సిపిఎం సీనియర్ నాయకులు వినయ్ కుమార్ , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా మాట్లాడుతూ సీతారాం ఏచూరి లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం మనందరం కలిసి పనిచేయాలని వారు ఆశించిన లౌకికవాదాన్ని, ప్రజాస్వామాన్ని, రాజ్యాంగాన్ని కాపాడడం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి,సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్, వెంకట రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్,సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్,ఎమ్మెల్యేవ్యక్తిగత కార్యదర్శి బుచ్చయ్య, టీజేఏసీ జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర నాయకులు కాకము ఆంజనేయులు.పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వర్, మహిముద్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుట్ట ఆంజనేయులు, లక్ష్మి, బాల్ రెడ్డి, మేకల ఆంజనేయులులి తదితరులు పాల్గొన్నారు.

# నైతిక అర్హత లేని నిరంజన్ రెడ్డి



**-పరిహారం ఇవ్వనివారు**

**-రైతు శ్రేయస్సు గురించి మాట్లాడడం హాస్యాస్పదం.**

**-వేల కోట్ల రుణమాఫీ డబ్బులు ఎగ్గొట్టారు.**

**-మేఘారెడ్డి ఎమ్మెల్యే వనపర్తి.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** రైతు రుణమాఫీ పై మాట్లాడే నైతిక అర్హత నిరంజన్ రెడ్డికి లేదని

వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రకటనలో విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతులను మోసం చేసింది ఒక బిఆర్ఎస్ పార్టీని అన్నారు

ఎన్నికల ముందు ఎకరానికి 10వేల రూపాయల పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేసిన మీలాంటి వాళ్ళు రైతు శ్రేయస్సు గురించి మాట్లాడడం హాస్యాస్పదం రైతులకు ఎనిమిదిన్నర వేల కోట్ల రుణమాఫీ డబ్బులు ఎగ్గొట్టి ఇంకా నిర్లజ్జగా మాట్లాడడం విడ్డూరం

బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో రుణమాఫీ ఎందుకు సరిగ్గా చేయలేదో దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది మాట ఇచ్చి తప్పినందుకు అన్నదాతల కాళ్లు పట్టుకొని నువ్వు మీ నాయకుడు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిదిలిబి

రైతు రుణమాఫీ కోసం 31 వేల కోట్లు ఖర్చు చేసేందుకు నిర్ణయం తీసుకొని కేవలం 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలు 22 లక్షల మంది రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలిబి

అన్నదాతల పూర్వాపరాలు పరిశీలించి రెండు లక్షల రుణమాఫీ చేయడం ఖాయంకుంటి సాకులు చూపిస్తూ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఇకనైనా మానుకోవాలిలిబి

10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రెండు లక్షల రుణమాఫీ అయిన ఒక్క రైతు నైన మీరు చూపించండి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఉదర గొట్టే ఓ మాజీ మంత్రి మీ ఊర్లో అడుగు ఎంతమందికి రెండు లక్షల రుణమాఫీ అవుతుందో తెలుస్తుంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అతి త్వరలోనే అన్నదాతలందరికీ క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వబోతోంది కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అన్నదాతల కోసం అహర్నిశలు పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్

రైతు బీమా గురించి మాట్లాడే హక్కు మీరు ఎన్నడో కోల్పోయారు. దేశం మొత్తంలో పంటల భీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం రాష్ట్రంగా మార్చింది మీరు కాదా విజయ డైరీ నష్టాల్లో ఉందని మాట్లాడే ఓ మాజీ మంత్రి పదేళ్లపాటు అధికారంలో ఉండి ఎందుకు లాభాల బాటలో నడపలేదు మరి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన నువ్వు దానిని ఎందుకు గాడిలో పెట్టలేకపోయావు మరి

నిస్సిగ్గుగా ఇప్పుడు హెరిటేజ్ కంపెనీ గురించి ఎందుకు మాట్లాడుతున్నారు....మీ హయాంలో తెలంగాణలో హెరిటేజ్ కంపెనీ లేదా..? దానిని మీరు ఏమైనా నిషేదించారా విజయ డైరీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాల కంపెనీలను మీరు ఎందుకు బ్యాన్ చేయలేదు మరిలిబి

ఇప్పుడేదో హెరిటేజ్ కంపెనీని తెలంగాణకు తీసుకు వస్తున్నట్లు మీరు చేసే తప్పుడు ప్రచారం మంచిది కాదు

# అమీన్‌పూర్‌లో హైడ్రా



-కూల్చివేతలు షురూ
-23 ఇండ్లు నేలమట్టం
-ఇండ్లను ఖాళీ చేయించడంతో
-స్థానికుల కన్నీరుమున్నీరు
-కిష్టారెడ్డిపేటలో మూడు భవనాలు
-పటేల్‌గూడలో 30 ఇండ్లు గుర్తించిన అధికారులు
-భారీగా పోలీసుల మోహరింపు

**అక్షర విజేత పటాన్చెరువు** హైడ్రా కూల్చివేతలు మరోసారి షురూ అయ్యాయి. జిల్లాలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పనిచేప్పింది. సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్ పురపాలక పరిధి పటేల్‌గూడ గ్రామానికి చెందిన 12వ నెంబరు ప్రభుత్వ సర్వే నెంబర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేశారు. దీనిపై గత మూడు రోజులుగా నోటీసులు జారీ చేశారు. 14 విల్లాలను తొలగించే కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే ఇళ్లలో





నివాసమున్న కుటుంబ సభ్యులను రెవెన్యూ, పురపాలక, పోలీసు శాఖల అధికారులు ఖాళీ చేయించారు. అనంతరం కూల్చివేశారు. ఇళ్లను ఖాళీ చేయించడంతో కొందరు స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి 164 సర్వే నంబర్‌లో 3 బహుళ అంతస్తుల భవనాల కూల్చివేత పనులు సాగుతున్నాయి. కూల్చివేతల నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కిష్టారెడ్డిపేటలోని సర్వేనంబర్ 164లో 3 భవనాలు కూల్చేయగా, వాణిజ్యపరంగా వినియోగిస్తున్న ఐదంతస్తుల భవనాన్ని కూల్చేశారు. కిష్టారెడ్డి పేటలో మూడు భవనాలు కూల్చివేయగా పటేల్‌గూడలో 30 అక్రమ నిర్మాణాలను కూల్చివేశాం. సర్వేనంబర్ 12/2, 12/3లోని 25 నిర్మాణాలను కూల్చివేశామని అని హైడ్రా అధికారులు వెల్లడించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం బిల్డర్ నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశామని అన్నారు. కిష్టారెడ్డిపేటలో ఒక ఎకరా, పటేల్ గూడాలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కూల్చివేతల సమయంలో స్థానికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కూల్చివేతలు కొనసాగుతున్న ప్రదేశానికి 500 మీటర్ల దూరంలో పోలీసులు అందరినీ ఆపేశారు. కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో హైడ్రా అధికారులు, పోలీసులు భారీగా మోహరించారు.

### పెద్దలకు ఒకలా.. పేదలకు మరోలా..

పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన సామాన్లు కూడా బయటకు తీసుకోకుండా.. ఏ మాత్రం సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

# హాలో హైడ్రా ఛలో హత్నూర

-హత్నూర మండలంలో కుంటలను కబ్జా చేసిన రియల్ మాఫియా
-తూతూ మంత్రంగ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దాడులు
-మండలంలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువు





**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో పలు గ్రామాలలోని చెరువులు, కుంటల శిఖం భూమి కబ్జాకి గురైంది. చాలా గ్రామాలలో చెరువుల కుంటల తూములనే లేకుండా చేశారు కబ్జా దారులు. అయితే గతంలో అక్షర విజేతతొ పాటు పలు పత్రికలు కథనాలు ప్రచురణ జరిపిన విషయం పాఠకులకు విదితమే. అధికారులు అక్కడక్కడ తూ తూ మంత్రంగా చర్యలు చేపట్టిన ప్రభుత్వ భూలకు మాత్రం సరైనా రక్షణ కల్పించలేదనే చెప్పాలి. చింతల్ చెరు, ముచ్చర్ల, బ్రాహ్మణ గూడ, నత్నయా పల్లి, హత్నూర, కొన్యాల, షేర్ ఖాన్ పల్లి తదితర గ్రామాలలో కుంటలు పలు చెరువుల శిఖం భూమి కబ్జా కి గురైనట్టు ఇటీవల మీడియా కోడై కూసింది. సువర్ణ భూమి, సింధు ఫార్మ్ ల్యాండ్స్, మహిధర లాంటి పెద్ద పెద్ద రియల్ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు కూడా ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్ముకొని అనుభవిస్తున్నారు. బ్రాహ్మణ గూడలో కొందరు వ్యక్తులు చేసిన కబ్జా విషయాన్ని మీడియా బయట పెడితే ఆ సదరు వ్యక్తుల మీద తూతూ మంత్రంగ కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారె తప్ప ప్రభుత్వ భూములకు సరైన శాశ్వత రక్షణ కల్పించలేక పోయారు. అదే గ్రామంలో నక్కల కుంటలో బఫర్ జోన్ లొ ఒక స్వామీజీ ఎలాంటి అనుమతులు లేకుండానే దర్జాగా ఆశ్రమం నిర్మిస్తున్నాడు. అతనికి రాజకీయంగా అండదండలు ఉన్నాయనడంలో ఎలాంటి సందేహాము లేదు. ఇక ముచ్చర్ల ఎల్లపూర్ మార్గ మధ్యలో ఒక కుంట కట్ట తూమును మూసివేసి వెంచర్లలకు రహదారి నిర్మించుకున్నారు. చింతల్ చెరు గ్రామంలో అయితె సువర్ణ భూమి వారు అనేక కుంటలను కబ్జా చేసినట్టు పలు ఆరోపణలు ఉన్నాయి. తుర్కల ఖానాపూర్ శివారులో ఉన్న గుడ్ల కంపెని వెనకాల ఉన్న కుంట కట్ట పరిస్థితి కూడా అంతే తూమును మూసివేసి వేశారు. హత్నూర మండలంలో కబ్జాకి గురైన కుంటలను చెరువులను ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రాకి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పటాన్ చేరు , అక్షర విజేత** అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రపురంలోని లేక్ వ్యూ అపార్ట్మెంట్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపాలు ఉన్నవారికి కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం బీరంగూడ బ్రాంచ్ హెడ్ డా.రాజా గౌడ్ మాట్లాడుతూ అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన సంక్లిష్టమైన, నయం చేయలేని అన్ని వ్యాధులను ఈ



కంటి ఆసుపత్రిలో వైద్యులు గుర్తించి చికిత్స చేస్తారన్నారు. అంతేకాకుండా కార్పొరేటర్ ఆసుపత్రిలో కంటే మెరుగైన, తక్కువ ఖర్చులతో చికిత్స అందజేస్తామని, తక్కువ ధరకే చికిత్స అందజేస్తామని డా.రాజా గౌడ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డైరెక్టర్ శివరాం,డా.స్నేహిత తదితర కంటి వైద్యులు పాల్గొన్నారు.

# నేడు తుక్కుగూడలో జరిగే రాష్ట్రస్థాయి ఏఐటీయూసీ సెమినార్ ను జయప్రదం చేయండి

**-జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ.**



**అక్షర విజేత, శంకర్ పల్లి** ఈనెల 23, 24వ తేదీలలో తుక్కుగూడ, శంషాబాద్ లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వడ్ల సత్య నారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. 23వ తేదీ న జరిగే సెమినార్ కు మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వరరావు హాజరవుతున్నారు. ఈ యొక్క సెమినార్ లో మన ఆర్థిక విధానం ప్రజల కోసమా లాభాల కోసమా అనే అంశం పైన ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు విశ్లేషణ చేస్తారని 24వ తేదీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించబడును. ఈ కౌన్సిల్ సమావేశంలో కార్మికుల భద్రత కోసం హక్కుల కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# లారీని ఢీ కొట్టిన మరో లారీ



**అక్షర విజేత మరిపెడ:-** ఆదివారం తెల్లవారుజామున కావడంతో లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నారో ఏమో కానీ పెను ప్రమాదం జరిగింది. ఒక లారీని వెనక వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీలోని క్యాబిన్ లో కూర్చున్న రాంబాబు 40 అనే వ్యక్తి మృతి చెందారు. క్యాబిన్ ను జెసిపి సహాయంతో మృతి చెందిన వ్యక్తిని బయటికి తీశారు. ఈ దుర్ఘటన మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజ్ ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి వద్ద జరిగింది.

# రుస్తుంపేట రమేష్ కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**

**అక్షర విజేత, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని రుస్తుంపేట రమేష్ కు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడంతో తలకు గాయం కావడంతో ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధులనుండి 5000 వేల రూపాయలు రాజీపేట శ్రీకాంత్ తో పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తుంపేట సాయి, వజ్జ హరి, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# మా సమస్యలు వెంటనే పరిష్కరించండి...

**-రిత్విక్ వెంచర్ కాలనీవాసులు.**



**అక్షర విజేత, శంకర్ పల్లి** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రిత్విక్ వెంచర్ లోని కాలనీవాసులకు వర్షం పడితే నీళ్లు ఇండ్ల ముందు నిలిచి బురద ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా సెప్టెంబర్ 6న మునిసిపాలిటీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ వెంచర్లో ఇండ్ల ముందర మడుగులు గా ఉన్న నీటి గుంటలను, రోడ్డుపై బురదను క్షేత్రస్థాయిగా చూశారని కాలనీవాసులు తెలిపారు. త్వరలోనే మొరం మట్టిని వేయిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. కాగా నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కాలనీవాసుల ఇళ్ళ ముందు నీటి గుంటలు, బురద ఏర్పడినందువలన ముఖ్యంగా చిన్నారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు నిలవడంతో దోమలు ఇతర జీవులు వ్యాపించి రోగాల బారిన పడే అవకాశం ఉంది. కావున మాకు ఎటువంటి రోగాలు ప్రభలకముందే మున్సిపల్ అధికారులు వెంటనే కాలనీ రోడ్లలో మొరం వేయించాలని కోరారు.

# మానవాళి మనుగడను కాపాడాలి

- ఇంటర్నేషనల్ యూత్ కైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశం
- కన్హా శాంతి వనాన్ని సందర్శించికున్న మంత్రులు,ఎమ్మెల్యే.
- శాంతిని నెలకొల్పాలి:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్ష.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రపంచంలో మానవాళి మనుగడ కేవలం శాంతి, సామరస్యాలతోనే కుదురుతాయని,మానవాళి భవిష్యత్తుకు అందరూ ప్రయత్నం చేయడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆదివారం ఇంటర్నేషనల్ యూత్ కైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశం సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామం వద్ద ఉన్న కన్హా శాంతి వనాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలసి సందర్శించారు.సెమినార్ ముగింపు సమావేశంలో సమావేశాలను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలను ఇక్కడ కన్హా శాంతి వనంలో కొనసాగించడం గొప్ప విషయం అని అభినందించారు. ప్రపంచ శాంతి సౌభ్రాతృత్వాల కోసం కృషి చేస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు.యువతను దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ సెమినార్ కోసం దేశ విదేశాల నుండి ఇక్కడికి ప్రతి నిధులు రావడం సంతోషకరమని వారు అన్నారు.కన్హా శాంతి వనం ఈ ప్రాంతానికి ఈ దేశానికి తద్వారా ప్రపంచానికి ఒక మంచి సంకేతాలను అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున ఏ సహాయం కావాలన్నా తప్పకుండా వారికి లభిస్తుందని భరోసా ఇచ్చారు.మానవాళి భవిష్యత్తుకు కన్హా శాంతివనం లో జరిగే ప్రతీ కార్యక్రమం ఒక దిక్సూచి లాంటిదని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు ఖాళీ స్థలాలుగా బీడు వారినట్లు కనిపించేవని ఇప్పుడు కన్హా శాంతి మనం ఏర్పాటు అయ్యాక అందమైన సుందరీ కరణ పనులు పచ్చని చెట్లు పర్యావరణ ఎంతో గొప్పగా సంసిద్ధం చేశారని వారు కొనియాడారు.కన్హా వ్యవస్థాపకులు దాజీ ఇంత గొప్ప కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ ముందుకు సాగుతూ ఉండడం అభినందనీయమని కొనియాడారు. మొదటి నుండి ఈ ఆశ్రమానికి తన వంతు సహకారం లభిస్తుందని తెలిపారు..

# అవినీతి డబ్బులతో కలుషితమైన రాజకీయాల ప్రక్షాలన కొరకు జన సమితిని బలోపేతం చేద్దాం : ధర్మార్జున్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ప్రజాస్వామ్య ప్రక్రియను పరిహాసం చేస్తూ డబ్బులు మద్యం పంపిణీ తో ఎన్నికల జాతరలు నిర్వహిస్తున్నారని ఈ అవినీతితో కూడుకున్నటువంటి ఎన్నికల రాజకీయాలను ప్రక్షాళన చేయుట కొరకే జన సమితి పార్టీని స్థాపించడం జరిగిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ అన్నారు ఈరోజు చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు చేస్తూ మళ్లీ డబ్బులు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఈ సాంప్రదాయక రాజకీయ నాయకత్వాన్ని పక్కకు తప్పించి స్వచ్ఛమైన రాజకీయాల కొరకు పారదర్శతో కూడిన పరిపాలన కొరకు యువతను ప్రోత్సహించి గ్రామస్థాయి నుండి అన్ని చట్టసభలలో యువత క్రియాశీలకంగా ఉండేటట్టుగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో చివ్వెంల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో చదువుకున్న యువకులను తటస్తులను ప్రోత్సహించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిటట్లుగా సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన తో పాటు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం నాయకత్వంలో ముందుకు సాగాలని ఆయన కోరారు మండల మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్ రాష్ట్ర నాయకులు డప్పు గోపి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్ కో కన్వీనర్ వీరేష్ నాయక్ రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పానుగోటి సూర్యనారాయణ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి నాయకులు యాకూబ్ రెడ్డి సైదా నాయక్ నాగు బలుగూరు గోపి ఏనుగుమదు సుధన్ రెడ్డి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్లీనరీలో తెలంగాణ జన సమితి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు

మండల పార్టీ అధ్యక్షులుగా ధరావత్ సుమన్ నాయక్ ఉపాధ్యక్షులుగా బలుగురు గోపి కార్యదర్శిగా జగన్ యాదవ్ రైతు జన సమితి మండల అధ్యక్షులుగా మూడు మన్సూర్ నాయక్ యువజన సమితి మండల అధ్యక్షునిగా నాయకులను ఎన్నుకున్నారు.

# స్థానిక సంస్థల సమరానికి సమాయత్తం కావాలి

- ఆరు పథకాలతో ప్రజలకు చేరువ
- ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- ఆ కమిటీల్లో కార్యకర్తలు చోటు దక్కించుకోవాలి
- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**అక్షర విజేత, మానకొండూరు:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సమాయత్తమయ్యేలా ఇప్పటి నుంచి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం గాంధీభవన్లో పార్టీ జిల్లాల అధ్యక్షులు, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్చార్జిలతో పార్టీ స్థితిగతులు, రాష్ట్రంలో 9 నెలల కాంగ్రెస్ పాలన పై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తితో ఉన్న వారంతా తమ తమ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ, సమస్యలు తెలుసుకుంటూ వారితో మమేకం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

ఆరు పథకాల హామీలో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందేలా పార్టీ కార్యకర్తలు నాయకులు చూడాలని ఆయన కోరారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందలేని కుటుంబాలను గుర్తించి వారితో సంబంధిత అధికారులకు దరఖాస్తులు చేయించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరలో చేపట్టబోతున్నారని, ఇక నుంచి గ్రామస్థాయిలో ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, ఆ కమిటీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు చోటు దక్కించుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ కమిటీల్లో స్థానం పొందడం వల్ల గ్రామంలో అర్హులైన వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేసే అవకాశం లభిస్తుందని, తద్వారా అర్హులైన ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఏచూరి నిబద్ధతకు నిదర్శనం

-ఏచూరి కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలో దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి నిబద్ధతకు నిదర్శనమని అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారనీ 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కడం ఆయన నిబద్ధతకు నిదర్శనం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ధర పలికిన న్యూ స్టార్ గణపతి లడ్డూ.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తలకొండపల్లి మండల కేంద్రంలోని న్యూ స్టార్ యూత్ వినాయకుని చేతి లడ్డు వేలంలో 1,00,116రూ,, ఒక లక్ష నూట పదహారు రూపాయలు, గడ్డల నవీన్ స్వామీ వారి దివ్య ప్రసాదం పొందడంతో కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరేష్,శ్రీకాంత్,గడ్డల హరీష్,శేఖర్, కుమార్,నవీన్, కుమార్,శివ,ప్రవీణ్,రాము,మల్లేష్,భరత్,శ్రీహరి,బాలకృష్ణ,బన్నీ,మహేష్,పాల్గొన్నారు...

# ఫిల్మ్ ఫెస్టివల్ "జ్యూరీ" సభ్యునిగా పొన్నం రవిచంద్ర



**అక్షర విజేత, కరీంనగర్:** స్పెయిన్ దేశంలోని బార్సిలోన పట్టణంలో జరగనున్న 31వ ఆల్టర్నేటివ్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి జ్యూరీ సభ్యుడిగా కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ పొన్నం రవిచంద్ర ఎంపికయ్యారు. ఈ యేడాది నవంబర్ 14 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఈ చిత్రోత్సవానికి స్పెయిన్ నుండి లౌర్దేశ్ ఫెక్సీయా నార్వే నుండి విలియం సవేరేసేన్, ఇండియా నుండి పొన్నం రవిచంద్రను జ్యూరీ సభ్యులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ జ్యూరీ కోఆర్డినేటర్ అల్లే హూనానేస్ ఈసక్సేన్ లేఖను పంపించారని ఫెడరేషన్ ఆఫ్ ఫిలిం సొసైటీస్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ కార్యదర్శి బి. ఎస్. ఎస్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. డాక్టర్ పొన్నం రవిచంద్ర గతంలో నంది సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుడిగా, పోర్చుగల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యుడిగా చేశారు.

# ప్రమాదం అంచున చేపలు పడుతున్న యువకులు

- ఆదమరిస్తే అంతే సంగతి
- పట్టించుకోని అధికారులు



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని కెనాల్ బ్రిడ్జి పైన చేపలు పడుతున్నారు అదమరిస్తే అంతే సంగదని పలువురు కొనియాడు తున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువ కొనసాగడంతో అందులో పడితే అధోగతిని పలువురు అంటున్నారు. బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగు తుంటాయి ప్రయాణికులకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా బ్రిడ్జిపై పలు జాగ్రత్తలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు పేర్కొన్నారు.

# మద్యం మత్తులో చిత్తు అవుతున్న కిషన్ నగర్ గ్రామం.

-గ్రామంలో పరిమితికి మించి బెల్ట్ షాపులు

-మద్యం విక్రయాలను నిలిపివేయాలని యువకుడు దయ్యాల శేఖర్ ధర్నా.





**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** పుట్టగొడుగుల్లా బెల్ట్ షాప్ లు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ... తాగినోడుకి తాగినంత...మద్యం మస్తుగా దొరుకుతున్నది. ఏటు చూసిన ఏ సందులో చూసినా పరిమితికి మించి బెల్టుషాపులు ఉన్నాయని... దీంతో పేద మధ్య తరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గ్రామ యువకుడు దయ్యాల శేఖర్ అవేదన వ్యక్తం చేశారు.గ్రామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు టెంట్ ఏర్పాటు చేసుకొని మద్యం విక్రయాలను నిలిపివేయాలని ప్లాకార్డులతో నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలను సైతం మందుబాబులు అడ్డాలుగా మార్చుకుంటు న్నారని గత రెండు రోజుల క్రితం పాఠశాలలో మద్యం సేవించి కాళీ సీసాలను పగలగొట్టడంతో పాఠశాల ఆవరణ ప్రాంతం ప్రమాదకరంగా తయారయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు జరిగిన సంఘటనను పరిశీలించి గ్రామంలోని పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు.ఉదయం 4 నుంచి లేచిన మొదలు నుంచి రాత్రి 11 వరకు పడుకునే దాకా ఏ సమయంలో అయినా మద్యం దొరకడం తో చాలా మంది యువత మద్యానికి బానిసలుగా తయారవుతున్నారు. గ్రామంలో కూలి పనులు చేసుకొని జీవనం గడిపే రైతులు మద్యం ఏరులై పారడంతో మద్యానికి అలవాటు పడి అనారోగ్యాల బారిన పడుతూ కుటుంబాలు వీధిన పడుతున్నా యన్నారు.మద్యం అమ్మకాలతో 3 పువ్వులు 6 కాయలుగా కొనసాగుతుంది.కాని ప్రజల ప్రాణాలు కోల్పోతే మాకెందుకులే అనే రీతలో వ్యాపారదారులు వ్యాహరిస్తున్నరు.సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా విక్రయిస్తుండడంతో గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు.దీంతో ఇటీవల కాలంలో చాలామంది అనారోగ్య పాలయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పల్లెల్లో విస్తృతంగా పెరిగిన బెల్టు షాపులు మీద నిఘా పెట్టి వాటిని కట్టడి చేయాల్సిన పోలీస్ ఆబ్కారీ శాఖ అధికారులు బెల్టు షాపుల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.కాయ కష్టం చేసుకుని బ్రతికే పేద కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతుందని అని మంచి నీరు అయిన దొరకడం కష్టం కావచ్చు కానీ,మద్యం మాత్రం దొరకని ఊరు లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.గ్రామాలలో ఇకనుండి అయినా సమయపాలన పాటించి మైనార్లకు,మద్యం సిగరెట్లు ఇవ్వకుండా చూడాలని పలువురు మహిళలు గ్రామస్తులు సూచిస్తున్న పెడచెవికి పెడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్టు షాపులను కట్టడి చేయాలని పలువురు మహిళలు అధికారులను కోరుతున్నారు...

# రాజస్థాన్ మొబైల్ షాప్స్ ఆగడాలను అరికట్టాలి

-అసోసియేషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న నిర్వాహకులు

-మొబైల్ షాప్ నిర్వాహకులను కొడుతామంటూ బెదిరిస్తున్న వైనం





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాజస్థాన్ మొబైల్ షాప్స్ ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మణికంఠ మొబైల్ షాప్ నిర్వాహకుడు పవన్ ఆరోపించారు. ఆదివారం రాత్రి ఆయన దుకాణం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ రామ్ చందర్ నాయక్ హాస్పటల్ పక్క సందులో మణికంఠ మొబైల్ షాప్ ను తాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన దుకాణం పక్కనే రాజస్థాన్ కు చెందిన అంబి మొబైల్స్ షాప్ రాజస్థాన్ కు చెందిన కైలాష్,సతీష్ లు నిర్వహిస్తున్నారు. యూనియన్ నిబంధనల ప్రకారం హెూల్ సేల్ దుకాణాలలో సర్వీస్ చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ దానిని అతిక్రమించి సతీష్, కైలాస్ లో తమ దుకాణంలో సర్వీస్ ను ఇస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన తనపై దాడికి దిగారని మేము అలానే చేస్తాము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయమై తాను పోలీస్ స్టేషన్ తో పాటు యూనియన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పోలీసులు యూనియన్ నిర్వాహకులు ఈ విషయమే స్పందించి తనకు న్యాయం చేయాల్సిందిగా రాజస్థాన్ మొబైల్ దుకాణాల ఆగడాలను అరికట్టి స్థానిక మొబైల్ దుకాణ నిర్వాహకులకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల లోగో ఆవిష్కరణ

-విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలి

-మాజీ పి.డి.ఎస్.యు నాయకులు డాక్టర్ కొప్పుల రంగారెడ్డి.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పి.డి.ఎస్.యు అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.డి.ఎస్.యు 50 వసంతాల లోగో ఆవిష్కరణ కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు పూర్వ, ప్రస్తుత నాయకుల చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు డాక్టర్ రంగారెడ్డి మాట్లాడుతూ 1974 సంవత్సరంలో పి.డి.ఎస్. యూ ఏర్పడిందని, గత 50 సంవత్సరాల కాలంలో విద్య రంగ సమస్యలపై, శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుందన్నారు. 50 ఏళ్ల జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,కొలా శంకర్,చేరాలు, మారోజు వీరన్న,రంగవల్లి, యానల విరరెడ్డి లాంటి ఎందరో విద్యార్థి రత్నాలు తమ ప్రాణాలను బిగిపిడికిలి జెండా కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించరని అన్నారు. పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని,సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 1న, హైదరబాద్ లో ఠాగూర్ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ 24న జరిగే పి.డి.ఎస్.యూ అర్ధ శతాభోత్సవ సభను పూర్వ, ప్రస్తుత పి.డి.ఎస్.యూ కార్యకర్తలు జయప్రదం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ పి.డి.ఎస్.యూ నాయకులు లింగంపల్లి భద్రయ్య, మండారి డేవిడ్ కుమార్, బద్దం అశోక్ రెడ్డి, ముప్పాని కృష్ణారెడ్డి, రవికుమార్,పుప్పాల వీరన్న ,జనార్ధన్ రెడ్డి, సుభాన్,రాచురి ప్రతాప్, వెంకట యాదవ్, గుండు వెంకన్న,గంట నాగయ్య,కునుకుట్ల సైదులు,బొడ్డు శంకర్,పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, సామ నర్సిరెడ్డి, పెద్దింటి అశోక్ రెడ్డి,బండి రవి,వీరబోయిన లింగయ్య,గంట కార్తీక్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్లైన్ పగిలి రంగు మారిన నీరు కలుషిత జలాలతో పేదల ప్రజల అవస్థలు!!



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామ ప్రజలకు రక్షిత నీరు కరువైంది . కలుషిత నీరు తాగి కొందరు ప్రాణాలు కోల్పోతుంటే ఎంతో మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రజలకు రక్షిత జలాలు అందించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో రెండవ వార్డ్ లో మెయిన్ బజార్ డ్రైనేజీ మోరి కింద పైపు పగలడంతో కలుషిత జలాలు గ్రామ ప్రజలను కాటేస్తున్నాయన్నారు. అదే వార్డుకు చెందిన ఓర సాయిలు అనే వ్యక్తి గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్స్ కు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు పట్టి పగిలిపోయి లీకేజీల కారణంగా కలుషితమవుతున్న తాగునీరు గ్రామవాసులు ఆయువు తీస్తుంది. ఇప్పటికే గ్రామంలో అనారోగ్యంతో అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంటింటికి రక్షిత తాగునీరు అందిస్తామన్న పాలకులు హామీలు బట్ట దాఖలు అయ్యాయని గ్రామంలో ప్రజలకు సురక్షిత నీరు కరువైంది అని అంటున్నారు ఇంట్లో పిల్లలకు కలుషిత నీటిని వాడడం వల్ల ఎలర్జీ వస్తుందని కలుషిత నీటితో ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. అనేక ప్రాంతాలకు కొద్ది రోజుల నుంచి రంగు మారిన నీరు సరఫరా అవుతుందని ప్రజలు మొత్తుకుంటున్న అధికారులు పట్టించుకోవట్లేదు గ్రామానికి కార్యదర్శి రావట్లేదని ఎవరిని అడగాలో తోచడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ అయినా పగిలిన పైపులను మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని అంటున్నారు.....

# ఫతుల్లాగూడ చెరువు ను సమగ్ర సర్వే చేయండి

**అక్షర విజేత,ఎల్బీ.నగర్** నాగోల్ ఫతుల్లాగూడ చెరువు అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టి అన్నారం సర్వే నంబర్ 125లోని ప్లాట్లు ఫతుల్లా గూడ చెరువు ఎఫ్టీఎల్ పరిధికి సంబంధం లేదని ప్లాట్ల బాధితులు తెలిపారు. సదరు సర్వే నంబర్లోని 36 పట్లు ఫతుల్లాగూడ చెరువు 25 ఎఫ్ టీఎల్ పరిధిలోకి వస్తా నయని హైడ్రాకు కొంతమంది తప్పుడు సమాచారం ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్లాట్ల బాధితులు మీడియాతో మాట్లాడారు. ఉప్పల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 36లో ఫతుల్లాగూడ చెరువు ఉంటుందని, దాని పక్కనే అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 125 ఉంటుందన్నారు. అయితే, 30 ఏళ్ల కిందటే సుమారు 1 ఎకరాల 36 గుంటల్లో తామంతా ప్లాట్లు కోనుగోలు చేశామని తెలిపారు. ఫతుల్లాగూడకు చెందిన కొందరు కావాలనే అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ ప్లాట్లు కూడా చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని వస్తాయని తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఎన్టీఎల్ పరి



అధికారులు ఇచ్చిన రిపోర్టును చూపిస్తున్న ప్లాట్ల యజమానులు వాపోతున్నారు.ఇది ముమ్మాటికీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్య పూరిత దోరణి తో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఇప్పటికైన అధికారులు మా గోడు విని చెరువు సమగ్ర సర్వే చేయించాలని అధికారులను కోరారు. ఫతుల్లాగూడ చెరువు

పరిధిలోకి 125 సర్వే నంబర్ రాదని అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ అధికారులు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. హైడ్రా అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులను నమ్మవద్దని తెలిపారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 30 ఏళ్ల క్రితం ప్లాట్లను కొనుగోలు చేశామని ఆవేదన దన వ్యక్తం చేశారు. మరో సారి సర్వే నిర్వహించిన 30 కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

# వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆదివారం రోజున బాన్సువాడ సబ్ కలెక్టర్ వర్షానికి ఇళ్లను పరిశీలించారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కిర్మ్ యీ వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో వడ్డేపల్లి సుల్తానగర్ గ్రామాలను సందర్శించారు అదేవిధంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ మరియు కూలిన ఇండ్లను కరుణ జాబితా చేయాలని బాన్స్వాడ సబ్ కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య గ్రామపంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు



# చేపల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

# దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

### – రాష్ట్రముదిరాజ్ హక్కుల సాధన సమితి అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



**అక్షర విజేత, మానకొండూరు:** బెజ్జంకి మండల కేంద్రంలో చేపల మృతికి కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని, రాష్ట్రముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెజ్జంకి మండల కేంద్రంలో అక్కర వేణి పోచయ్య మత్స్యకారుల రైతు చేపల చెరువులపై విష ప్రయోగం చేసి చేపలను చంపిన సందర్భంగా పోచయ్య ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులపై తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ముదిరాజ్ సంపదలపై దాడులు జరుగుతున్న, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ముదిరాజ్ లు స్వయంకృషితో చేపల చెరువులను నిర్మించుకొని సంపదను సృష్టించి ఆర్థికంగా ఎదిగే ప్రయత్నంలో ముదిరాజ్ లను ఆర్థికంగా మానసికంగా దెబ్బ తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక గ్రామాల్లో నేటికీ ముదిరాజులను గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయని ముదిరాజులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చేపల సంపదపై చేసే దాడులపై ప్రభుత్వాలు ప్రత్యేక జీవోలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల ఇన్చార్జి చీలాపూర్ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి, కొమిరే మల్లేశం గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ హక్కుల యువత అధ్యక్షుడు పడిగే ప్రశాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్న కోదూరు వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ రావుల రాజు ముదిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పల బాలేష్ ముదిరాజ్, హక్కుల సంఘం జిల్లా నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్, దేవబోయిన సంతోష్ ముదిరాజ్, తాటికొండ రాజేందర్ ముదిరాజ్, మండల టౌన్ అధ్యక్షులు రావుల కనకయ్య ముదిరాజ్, మాజీ డైరెక్టర్ రావుల మహేష్ ముదిరాజ్, టౌన్ యూత్ అధ్యక్షులు రావుల ప్రశాంత్ ముదిరాజ్, మండల నాయకులు జెట్టి అర్జున్ ముదిరాజ్, ఎంద్ర లక్ష్మణ్ ముదిరాజ్, జెట్టి అర్జున్ ముదిరాజ్, జెట్టి రమేష్ ముదిరాజ్, రవి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి ఏ 2001 2004 బ్యాచ్ అపురూప సమ్మేళనం



**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ 2001 2004 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు అపురూప ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
బాల్యం తిరిగి రానిదని బాల్య దశలో సమయం చాలా గొప్పదని చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకోవడానికి బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అధ్యాపకుల బోధన సన్మార్గంలో పయనించడానికి దోహదం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆనాటి అధ్యాపకులైన ముదిరెడ్డి నిర్మల్ రెడ్డి మసన తారయ్య మల్లయ్య లను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపధ్యాపకుల విద్యా బోధన ఉన్నత స్థితికి తీసుకురావడానికి దోహదపడిందని పూర్వ విద్యార్థులు బ్రహ్మచారి అయ్యన్న శ్రీనివాసులు ప్రేమ్ కుమార్ అశోక్ నరేష్ రాము ఇందిరా తెలిపారు. ఆద్యాంతం 23సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులని చూసి ఆనందాలకు అవధుల్లేకుండా ఒకరికొకరు స్నేహ బంధాన్ని పంచుకున్నారు. స్నేహం విడదీయరాని బంధమని స్నేహితులు ఎక్కడ ఉన్నా ఎంత దూరంలో ఉన్నా యోగక్షేమాలను తెలుసుకుంటూ తామీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. బ్రహ్మచారి ,కడారి ,అయ్యన్న యాదవ్,సిహెచ్, శ్రీనివాసులు, కె. ప్రేమ్ కుమార్, వస్కుల నరేష్, ఆలంపల్లి రాము, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు

# గాయపడిన విద్యార్థిని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

### -డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థికి ప్రవేట్ పార్ట్ పై గాయం అయిందన్న వ్యవహారంలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం సమాచారాన్ని తెలుసుకున్న నాయకులు శనివారం రాత్రి గ్రామాన్ని సందర్శించారు ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్.ఇందులో భాగంగా విద్యార్థి ఇంటికి వెళ్లి బాధిత విద్యార్థిని సందర్శించి గాయానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వెలిజర్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థికి గాయం కాగా ఉపాధ్యాయులు పట్టించుకోలేదన్న "వార్త"పై ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగిందని, ఇంత నిర్లక్ష్యం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నాను.విద్యార్థులు ఆడుకుంటున్న సమయంలో గాయమైందని కానీ ఎక్కడ గాయమైంది మాత్రం ఉపాధ్యాయులకు చెప్పలేదని అన్నారు. విద్యార్థికి ప్రస్తుతం ఏ ప్రమాదం లేదని వైద్యం అందించిన డాక్టర్ తెలిపారన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరించారు.విద్యార్థిని పరామర్శించిన వారిలో సాయి చవాన్,రమేష్,సునీల్,ప్రకాష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు....



# కుమార్తెల దినోత్సవం



**అక్షర విజేతనర్సంపేట /** పురాతన కాలం నుంచి అబ్బాయి పుడితే ఒకలాగా అమ్మాయి పుడితే మరో లాగా చూసే అలవాటు మనదేశంలో ఉంది. ఇప్పటికీ కొడుకులను ఎక్కువ చేసి మాట్లాడే సాంప్రదాయం కొనసాగు తుంది.కానీ ఈ తరం ఆడపిల్లలు మేమేమి తక్కువ కాదని కొడుకులతో సమానమే నని,ఏ రంగం లోనైనా వెనకాడబోమని,ఆడపిల్లలు నిరూపిస్తున్నారు. అటు ఇటు అన్నింటా.. నువ్వే జగమంతా వెలుగులు పూస్తావు వెళ్లే దారంతా' అంటూ ఓ సినీ గేయ రచయిత స్త్రీ గొప్పతనాన్ని పాటలో వివరించారు. అందుకే మహిళలు అడుగిడని రంగం లేదు.. సాధించని కొలువు లేదు. అటు జన్మనిచ్చినవారి కలలను, ఇటు తమ లక్ష్యాలను సాధించుకుంటూ వన్నెతె స్తున్నారు. ఆడపిల్లలు..నేడు కుమార్తెల దినోత్సవం సెప్టెంబర్ 22ఆదివారం నిర్వహిస్తున్నారు. భారత దేశంలో ఆడపిల్లల పట్ల సమాజ వైఖరిలో మార్పు తీసుకురావడానికి కూతుర్ల దినోత్సవన్ని మనం ఘనం గా నిర్వహించుకుందాం .

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో ఆదివారం PRTU-TS ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన సదస్సు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ లోని సర్ధార్ బస్తీ ప్రాంతంలో ఆదివారం ఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై వార్డు ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. కాగజ్ నగర్ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్ధార్ బస్తీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడమే కాకుండా చెత్తను ఊడ్చి తొలగించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# పిల్లలకు చదువుతో పాటు క్రీడలు అవసరం

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్**



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని వినాయక్ నగర్ లోని బసవగా ర్డెన్ లో తైక్వాండో క్రీడాకారులు 80 మంది తమ ప్రతిభను ప్రదర్శించి బెల్టులు సాధించారు. టైక్వాండో అసోసియేషన్ చైర్మన్ బసవ లక్ష్మీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 80 మంది క్రీడాకారులు తన ప్రతిభను చూపి బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా డా. ప్రతిమా రాజ్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు టైక్వాండో లాంటి క్రీడా చాలా ఉపయోగమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ లోనే ఒలంపిక్ నుండి గుర్తింపు పొందిన అసోసియేషన్ క్రీడాకారులకు సర్టిఫికెట్ ఎడ్యుకేషన్ లో స్పోర్ట్స్ కోటా కిందకి వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ చైర్మన్ లింగన్న, నిజామాబాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండఅసోసియేషన్ కోశాధికారి వెంకటరమణ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు తదితరులున్నారు.

# ప్రపంచ శాంతి దూత బుద్ధుని ఆలోచనలో యువత ప్రయాణించాలి ఎన్ అర్ ఐ గుబ్బపు మచ్చేందర్



**అక్షర విజేత,నారాయణఖేడ్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మనూరు మండలంలోని పులకుర్తి గ్రామంలోని అంబేద్కర్ భవన్ లొ ఆదివారం ఘనంగా బుద్ధం శరణం గచ్చామి బుద్ధుని పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ అర్ ఐ గుబ్బపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బుద్ధ భగవానుడు ప్రపంచ జ్ఞాని అని ఆయన ఆదర్శ జీవితాన్ని ప్రతి ఒక్క యువత చదివి ఆయన మార్గంలో ఆయన సిద్ధాంతాలు మానవాళికి ఇప్పటికీ ప్రతిరూపంగా ఏ ప్రాణికి హాని చేయకుండా బ్రతకడమే ఆయన బోధించిన గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమానికి భీం ఆర్మీ అధ్యక్షులు తుకారం పుల్ కూర్తీ గ్రామస్తుల ఆహ్వానం మేరకు బుద్ధ భగవణుడి పూజలో లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పులకుర్తి గ్రామస్తులు, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ భాషిత్,ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, నమ్లిమెట్ తాజామాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, ఖేడ్ మండల తాజామాజీ జెడ్పిటిసి ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ ఖేడ్ మండల బారాస పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రార్ తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాగలిగిద్ద మండల మాజీ వైస్ ఎంపిపి పండరి యాదవ్,కంగ్టి మండల బారాస అధ్యక్షులు ఎస్కే గంగారం ముదిరాజ్,ర్యాలమడుగు మాజీ ఎంపీటీసీ అమృ్య నాయక్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి,కంగ్టి మండల బారాస మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,పరశురాం రెడ్డి, తుకారం,ఖేడ్ తాలుకా భీం ఆర్మీ అధ్యక్షులు తుకారం,మనూర్ మండల భీం ఆర్మీ అధ్యక్షులు తుకారం,గ్రామ భీం ఆర్మీ అధ్యక్షులు విట్టల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తెల దినోత్సవం



**అక్షర విజేత మోమిన్ పెట్ ప్రతినిధి /** పురాతన కాలం నుంచి అబ్బాయి పుడితే ఒకలాగా అమ్మాయి పుడితే మరో లాగా చూసే అలవాటు మనదేశంలో ఉంది. ఇప్పటికీ కొడుకులను ఎక్కువ చేసి మాట్లాడే సాంప్రదాయం కొనసాగు తుంది.కానీ ఈ తరం ఆడపిల్లలు మేమేమి తక్కువ కాదని కొడుకులతో సమానమే నని,ఏ రంగంలోనైనా వెనకాడబోమని, ఆడపిల్లలు నిరూపిస్తున్నారు.అటు ఇటు అన్నింటా.. నువ్వే జగమంతా వెలుగులు పూస్తావు వెళ్లే దారంతా' అంటూ ఓ సినీ గేయ రచయిత స్త్రీ గొప్పతనాన్ని పాటలో వివరించారు. అందుకే మహిళలు అడుగిడని రంగం లేదు.. సాధించని కొలువు లేదు. అటు జన్మనిచ్చినవారి కలలను, ఇటు తమ లక్ష్యాలను సాధించుకుంటూ వన్నెతె స్తున్నారు. ఆడపిల్లలు..నేడు కుమార్తెల దినోత్సవం సెప్టెంబర్ 22ఆదివారం నిర్వహిస్తున్నారు. భారత దేశంలో ఆడపిల్లల పట్ల సమాజ వైఖరిలో మార్పు తీసుకురావడానికి కూతుర్ల దినోత్సవన్ని మనం ఘనం గా నిర్వహించుకుందాం

# పరేషాన్ లో పంచాయతీలు

**-పత్త లేని ప్రత్యేక అధికారులు**

**-నిధుల కొరతతో తిప్పలు**

**-2022 నుంచి ఆగిపోయిన నిధులు**

**-జనరల్ ఫండ్ నిధులతోనే నెట్టుకొస్తున్న అధికారులు**

**- అప్పుల పాలవుతున్న జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు**





**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** జిల్లాలో గ్రామ పంచాయతీల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా గత నాలుగైదు సంవత్సరాల నుంచి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పల్లెప్రగతికి శాపంగా మారింది. కేవలం స్టేటెఫైనాన్స్, సెంట్రల్ఫైనాన్స్ నిధులను మాత్రమే పంచాయతీలకు విడుదల అయినప్పటికీ ఆ నిధులతో పూర్తిస్థాయి పనులు చేపట్టలేదు. జిల్లాలోని 396 గ్రామ పంచాయతీల పరిస్థితి ప్రస్తుతం అయోమయంగా మారిందని అంటున్నారు. 2019 సంవత్సరం నుంచి 2022 సంవత్సరం వరకు అరకొరగా నిధులు విడుదలైనప్పటికీ పూర్తిస్థాయిలో ఆ నిధులు విడుదల కాని కారణంగా గ్రామ పంచాయతీల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే మారిపోయింది. ప్రతీ ఏటా ఒక్కో గ్రామపంచాయతీకి రూ.5.50 కోట్ల నిధులు మంజూరు కావాల్సి ఉంటుంది. కానీ 2022 సంవత్సరం నుంచి పల్లెలకు విడుదల కావాల్సిన నిధులు నిలిచిపోయాయి. దాదాపు రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీలన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైపు నిధుల కోసం ఆశగా ఎదురుచూస్తూ అలసిపోతున్నాయి. జిల్లాలో మొత్తం 396 గ్రామపంచాయతీలు ఉండగా అన్ని పంచాయతీల్లోనూ ఇదే దుస్థితి నెలకొంది. 396 గ్రామ పంచాయతీలకు గానూ 1600 మంది మల్టీ పర్స స్వర్కర్లు పనిచేస్తున్నారు. వీరందరికీ వేతనాలతో పాటు కరెంటు బిల్లు లు, ట్రాక్టర్ వాయిదాలు,పారిశుధ్య సమస్య పరిష్కారం లాంటి పనులు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఎప్పటికప్పుడు నిధులు మంజూరు కాకపోవడంతో వీరు కూడా సక్రమంగా విధులు నిర్వహించడం లేదని అంటున్నారు. వేతనాలు సక్రమంగా విడుదల కాని కారణంగా మల్టీపర్సస్ హెల్త్ వర్కర్లు జీతాల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటోందంటున్నారు. కాగా గత సంవత్సరం స్టేట్ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి గ్రామ పంచాయతీలకు రూ.16 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. అలాగే 2023-2024 సంవత్సరానికి సంబందించి స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.2.98 కోట్లు విడుదలైనప్పటికీ ఈ నిధులు పంచాయతీలకు సరిపోలేదని చెబుతున్నారు. ఎప్పటికప్పుడు నిధులు విడుదల కాని కారణంగా ప్రస్తుతం పంచాయతీ సెక్రెటరీలకు నిర్వహణ భారం తడిసి మోపెడుతోందని అంటున్నారు. చాలా మంది పంచాయతీ కార్యదర్శులు పనుల కోసం అప్పుల పాలవుతున్నారు. ఒక్కో మల్టీ పర్సస్ గా పనిచేసే వారికి ప్రస్తుతం 396 గ్రామ పంచాయతీలకు గాను రూ.17 కోట్ల నిధులు అవసరమవుతాయని పేర్కొంటున్నారు. అయితే
ప్రస్తుతం గ్రామ పంచాయతీలను జ నరల్ ఫండ్ నిధులతోనే కొ నసాగిస్తున్న ప్పటికీ ఆ నిధులు ఏ మూలన సరిపోవడం లేదని పంచాయతీ కార్యద ర్శులు ఆవేదన వ్యక్తం " చేస్తున్నారు

### రెండేళ్ల నుంచి నిలిచిపోయిన నిధులు

కాగా జిల్లాలోని 396 గ్రామ పంచాయతీలకు గత రెండు సంవత్స రాల నుంచి నిధులన్నీ నిలిచిపోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంటోందని చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఎప్పటికప్పుడు నిధులను విడుదల చేయకపోవడంతో చాలా చోట్ల పనులన్నీ ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. ముఖ్యంగా గ్రామాల్లో వీధిలైట్ల నిర్వహణ, పబ్లిక్ కులాయిలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు లాంటి పనులను చేపట్టలేకపోతున్నారు. అయితే కంటి తుడుపు చర్యగా జనరల్ ఫండ్ నిధులతోనే నెట్టుకొస్తు న్నారు. చాలా గ్రామాల్లో ప్రస్తుతం పారిశుధ్య సమస్య తీవ్రమైంది. వర్ష కాలంలో పారిశుధ్య సమస్య కారణంగా వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని అంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు సరి పోయేంతగా నిధులను విడుదల చేయాలని కోరుతున్నారు.

### ఫైనాన్స్ నిధులతోనే ముందుకు..

గ్రామ పంచాయతీలు ప్రస్తుతం స్టేట్ ఫైనాన్స్ - సెంట్రల్ ఫైనాన్స్ నిధులతోనే అరకొర అభివృద్ధి పనులను చేపడుతున్నాయి. ఈ నిధుల వినియో గానికి అనేక నిబంధనలు ఉన్న కారణంగా పనులు పూర్తిస్థాయిలో చేపట్టలేని పరిస్థితి నెల కొందంటున్నారు. గ్రామాల్లో ప్రజలు అభివృద్ధి పనుల కోసం డిమాండ్ చేస్తున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శులు చేతులేత్తేసే పరిస్థితి నెలకొంటోంది. మొన్నటి వరకు పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామ పంచాయతీల సర్పంచ్లు ప్రజలకు

కుబీర్ మండలం గ్రామపంచాయతి అభివృద్ధి పనుల విషయంలో సమాధానం ఇచ్చేవారు. ఇటీవలే సర్పంచ్ పదవీకాలం ముగియ డంతో ఆ భారమంతా సెక్రెటరీల పైనే పడుతోందని అంటున్నారు. ఓ వైపు ప్రభుత్వం సక్రమంగా నిధులు విడుదల చేయకపోతుండడం, మరోవైపు సమస్యలు పెరిగి పోతున్న కారణంగా పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తమ విధుల నిర్వహణ విషయంలో వారంతా ఇక్కట్లను ఎదుర్కోవాల్సిన పరిస్తితి ఏర్పడుతోందని అంటున్నారు. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తాము విధులను నిర్వహించలేమని బాధ్యతలను తీసుకునేందుకు వెనకాడుతున్నారు.

### కొత్త సర్కారుపై కోటి ఆశలు..

కాగా గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల విషయంలో గాని " అభివృద్ధి పనుల విషయంలో గాని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయని కారణంగా పల్లెల్లో ప్రగతి అంతా పడకేసింది. చాలాసార్లు సర్పంచ్లు అధికారిక, రాజకీయ సమావేశాల్లో నిధుల కోసం గళమెత్తి అలిసిపోయారు. కొంతమంది అప్పటి అధికార పార్టీ సర్పంచ్లు తమ పదవులకు రాజీనామాలు చేసి నిరసనలు తెలిపారు. మరికొంతమంది అప్పుల బాధతలు తాళలేక పద వులకు రాజీనామానాలు చేశారు. అయినప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధుల విడుదల విష యంలో కనికరం చూపలేదు. దీని కారణంగా గ్రామాల్లో ఎక్కడికక్కడ అభివృద్ధి స్థంభించిపోయింది. కాగా ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే పల్లెలను ఆదుకుంటామని ప్రకటించి తాత్కాలిక ఊరటనిచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ పైనే ప్రస్తుతం గ్రామ పంచాయతీ ప్రజలంతా ఆశలు పెట్టుకుంటున్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నీధులు విడుదల చేసి పడకేసిన గ్రామ పంచాయతీలకు మెరుగుపరచాలని ప్రజలు కోరుచున్నారు.

# కూతురు అంటే కుటుంబ బంగారు తల్లి కుమార్తెల దినోత్సవం...

**-గంగరాం గౌడ్ మేదక్ ఉమ్మడి జిల్లా స్వతంత్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కార్యదర్శి...**





**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ ఉమ్మడి మెదక్ జిల్లా స్వతంత్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కార్యదర్శి గంగారం గౌడ్ జిల్లా ఆడపిల్లలకు కుమార్తెల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో గంగారం గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి కుటుంబంలో ఆడపిల్ల పుడితే ఒక మాదిరిగా మగపిల్లాడు పుడితే ఒక మాదిరిగా అనతి కాలం నుంచి వస్తున్నది మనం చూస్తున్నది అందుకు భిన్నంగా నీటి సమాజ కాలంలో కుమారుడు కూతురు సమానంగా చూసే మంచి రోజులు వచ్చాయని అందుకే కుమార్తెల దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకుంటు న్నామని ఆయన అన్నారు అంతేకాకుండా నేటి సమాజ కాలంలో అబ్బాయిల కంటే అమ్మాయిలు ప్రతి మనుగడలో విద్యలు బుద్ధిలో ముందుంటున్నారని కుటుంబంలోని తల్లిదండ్రులు కుమారుడిని చూసే కన్నా ఆడ కూతుర్ని మంచిగా చూసుకుని రోజులు వచ్చాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సమాజం లో అన్నింట జగమంత అన్నట్లుగా ప్రతి పనిలో ముందంజలో ఉన్నారని మన భారత సంస్కృతిలో ఆడకూతురుని సాంప్రదాయబద్ధంగా చూసుకోవడం ఏ దేశంలోనూ లేదని మన దేశంలో ఆడకూతుర్ని అంత సాంప్రదాయపద్ధంగా చూసుకుంటున్నామని అది మన తేజ భవిష్యత్తుకు నాంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజా గౌడ్ శివంపేట మండల అధ్యక్షులు యాదగిరి గౌడ్ కౌడిపల్లి మండల అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ చిలిపిచాడు అధ్యక్షులు కృష్ణ గౌడ్ వీటితోపాటు పోచ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాలలో కూడా పాలాభిషేకాలా?

**-హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించాలి.**

**-అంతరాలు లేని వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది,అధికారులదే.!**

**-సమానత్వం,స్వేచ్ఛ,స్వతంత్ర ప్రాతిపదికన ప్రజల,ఆలనా పాలన చూడాలి.**

**-నాయకుల ఆరాధన సమంజసం కాదునిరంకుశత్వానికి దారితీస్తుందని తెలుసుకోవాలి.**

**-తాత్కాలిక ప్రయోజనమే తప్ప శాశ్వత ప్రయోజనాలు ఉండవని గుర్తించాలి.**

**-నాయకులకు,వ్యక్తులకు పాలాభిషేకాలపై ప్రత్యేక వ్యాసం.!**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తే అభినందించడం తప్పేమీ కాదు,అదే సందర్భంలో విప్లవాత్మక మార్పులకు డిమాండ్ చేయడం కూడా పార్టీ కార్యకర్తలు ప్రజల నైతిక బాధ్యతగా భావించాలి.చర్చలకు అనుగుణమైన స్వేచ్ఛ పార్టీలో,ప్రభుత్వంలో కీలకం.జన హృదయాలను చూరగొనడమే పాలనకు గీటురాయి..గతంలో ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షల మేరకు కొంతనైనా స్పందించి ఆరాటపడి పనిచేసినప్పుడు ప్రజలు కూడా పాలకుల యొక్క కృషిని,పట్టుదలను,ప్రజా దృక్పథాన్ని ప్రశంసించిన సందర్భాలు అనేకం. ప్రజలకు,పాలకులకు అన్ని వర్గాలకు కూడా స్వార్థ చింతన క్రమంగా పెరుగుతూ వచ్చిన నేపథ్యంలో జీవన గమనంలో మార్పులు రావడం,ప్రపంచీకరణ,సరళీకరణ,వ్యక్తి వాదం ప్రబలంగా జోరందుకున్న సందర్భంలో పాలకులు కూడా అంతే స్థాయిలో నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడం ప్రారంభమైనది.అదే వరుసలో కొన్ని వర్గాలు,పెత్తందారి లోకం పాలకుల సేవలో లీనమై ప్రయోజనాన్ని పొందడం కూడా ప్రారంభమైనది..ఇక ఈ సందర్భంలో ప్రజలను పావులుగా వాడుకోవడానికి,ప్రలోభాలు వాగ్దానాలతో తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి రాజకీయ పార్టీలు ఊపందుకున్న తరుణంలో ప్రజల ఆకాంక్షలు,ప్రజాస్వామ్యము,రాజ్యాంగ పరిరక్షణ,చట్టబద్ధ పాలన క్రమంగా విస్మరణకు గురి కావడం ఇటీవల కాలంలో గమనించవచ్చు.ఒక ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు ప్రజల అవసరాలను గుర్తించడం,అంతరాలు లేని వ్యవస్థను ఏర్పాటు చేసే క్రమంలో సమానత్వం,స్వేచ్ఛ,స్వతంత్ర ప్రాతిపదికన ప్రజల ఆలనా పాలన చూసినప్పుడు ఏ వర్గమైనా అభినందించవలసినదే..అయితే "ప్రజా పాలన" అనే పేరుతో ఇటీవలి కాలంలో అధికారానికి వచ్చిన ప్రభుత్వాలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు లేదా ప్రకటనలు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఉండడం హర్షించదగినది..అయితే అదే సందర్భంలో అతిగా పొగిడి పాలాభిషేకాలకు పాల్పడడం పార్టీ శ్రేణులకు,విద్యావంతులకు,ప్రజలకు తగదు..ఎందుకంటే పాలాభిషేకాలతో గతంలో తెలంగాణలో ఉన్నటువంటి బిఆర్ ఎస్ ప్రభుత్వం ఏ రకంగా ప్రజలను మోసగించినదో మనం తెలుసుకోవచ్చు..అంతే స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ,ఆదిపత్య ధోరణితో వ్యవహరించిన సందర్భం మనకే కాదు యావత్ దేశానికి తెలుసు. కనుకనే ఇటీవల కాలంలో రెండు రాష్ట్రాలలోనూ వచ్చినటువంటి కొత్త ప్రభుత్వాలు గత ప్రభుత్వాలకు భిన్నమైన పాలన అందిస్తామని,మాది నిజమైన ప్రజాపాలనని చెప్పుకుంటున్న విషయం తెలిసిందే..ఈ క్రమంలో రెండు రాష్ట్రాలలోనూ జరుగుతున్నటువంటి కార్యక్రమాల సరళి పైన విద్యావంతులు,మేధావులు,పార్టీ శ్రేణులు నిశితంగా పరిశీలించి సానుకూల నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మెరుగైన పాలన అందించినప్పుడు అభినందించడంలో తప్పులేదు."మంచిని అంగీకరించడం ఎత్తుకోవడం,చెడును నిరుత్సాహ పరచడం,అగాధములోకి నెట్టడం ఎప్పుడైనా కొనసాగవలసిందే.కానీ,దానికి గతంలో ఉపయోగించిన పాలాభిషేకాల విధానం సరైనది కాదు..ప్రస్తుత ప్రభుత్వాలు ఆ మార్గాన్ని విడనాడితే మంచిది..పాలకులు ప్రోత్సహిస్తున్నారా పార్టీ శ్రేణులు గత ప్రభుత్వాల వైఖరిని కొనసాగిస్తున్నాయా తెలియదు.కానీ,ఈ విధానము భౌతిక వాదానికి వ్యతిరేకం,భావవాదానికి అనుకూలమైనది.నచ్చిన ప్రభుత్వాన్ని శాశ్వతం చేసుకోవడం కోసం తదనంతర కాలంలో వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా తమ మద్దతును అభినందనలను ఆ రూపంలో వ్యక్తం చేయాలి కానీ,పాలాభిషేకాలు నాయకులను ఆరాధించడంతో కాదు. " రాజ్యాంగ రచన సందర్భంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ విషయం పైన ప్రస్తావిస్తూ,రాజకీయాలలో కొనసాగుతున్నటువంటి నాయకుల వ్యక్తి ఆరాధన సమంజసం కాదని,అది నిరంకుశత్వానికి దారితీస్తుందని,క్రియాశీల ఆలోచనలకు భంగం కలిగిస్తుందని,తాత్కాలిక ప్రయోజనమే తప్ప శాశ్వత ప్రయోజనాలు ఉండవని చేసిన హెచ్చరిక..ఈ సందర్భంగా ప్రభుత్వాలు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు,ప్రజాస్వామిక వాదులు అన్ని వర్గాలు కూడా గమనించాలి.నచ్చితే తమ మద్దతును ఏ రూపంలో అందించిన ఎవరికి అభ్యంతరం ఉండదు,ఉండబోదు...

**వ్యాసకర్త,యంగ్ జర్నలిస్ట్,విమర్శనాత్మక విశ్లేషకులు,బాలు(ఎస్బి)సూరమోని ముదిరాజ్,తెలంగాణ..!**

# హ్యాపీ డాటర్స్ డే

**ే "జీవనం లో నిరాడంబరత్వం, ఆచరణలో గొప్పతనం, అత్యున్నత అభ్యుదయ భావాలు గల వ్యక్తులకు మాత్రమే సాధ్యం.**

**అక్షర విజేత ఖమ్మం :-** ఇద్దరు కుమార్తెలు "మహి" మరియు "ప్రియాంక" తమతండ్రి పనిచేసే ప్రదేశానికి వెళ్లాలని కోరుకున్నారు. తన కుమార్తెల కోరికలను నెరవేర్చడానికి, అతను వారిని తన పని ప్రదేశం, సుప్రీంకోర్టుకు తీసుకెళ్లాడు. ఇద్దరు కుమార్తెలు తమ తండ్రి పనిచేసే ప్రదేశాన్ని సందర్శించి ఆనందంలో మునిగిపోయారు. వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. వారితండ్రి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులైన డి వై. చంద్రచూర్ తల్లి శ్రీమతి కల్పనా చంద్రచూర్. ఇద్దరు కుమార్తెలు చక్రాలకుర్చీలో కూర్చున్నారు. సుప్రీంకోర్టు కాంప్లెక్స్లో తీసిన చిత్రం. మహి, ప్రియాంక ఇద్దరూ భిన్నాభిప్రాయాలు గల వ్యక్తులు. వీల్ చైర్ లేకుండా నడవలేరు. అంతేకాకుండా, ఇద్దరూ చంద్రచూడ్ దంపతులకు దత్తపుత్రికలు.

"జీవనంలో నిరాడంబరత్వం, ఆచరణలో గొప్పతనం, దివ్యాంగులను చేరదీయడం, వారిని తమ కుటుంబ సభ్యులుగా చేసుకోవడం అత్యున్నత, అభ్యుదయభావాలు గల వ్యక్తులకు మాత్రమే సాధ్యం. ". గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తి దంపతులకు వందనం ఇద్దరు మానసిక వికలాంగులైన బాలికలను దత్తత తీసుకొని, వారికి కొత్తజీవితాన్ని ప్రసాదించి, దివ్యాంగులకు పునరావాసం



కల్పించడంలో దేశంలోనే నూతన ఒరవడికి శ్రీకారంచుట్టిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ డీవై. చంద్ర చూడ్, మీరు సార్ ఈ దేశానికి నిజమైన హీరో, ఆదర్శ అత్యున్నత సర్వోన్నతాధికారి. రియల్ లీడర్... హ్యాట్సాఫ్.

# జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

**- ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అని. ఎస్ఐ వెంకటేశ్వర్లు.**

**అక్షర విజేత నారాయణపేట /** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని



తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు.

# మనకోసమే చాయ్ మనశ్శాంతికి చాయ్ క్లబ్ హోటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి



**అక్షర విజేత, నారాయణఖేడ్:** ఖేడ్ మునిసిపల్లోని సాయిబాబా ఫంక్షన్ దగ్గర చాయ్ క్లబ్ హోటల్ ను ఆదివారం ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మన కోసమే చాయ్ మనశ్శాంతికి చాయ్ జీవితంలో విశ్రాంతికి చాయ్ ఒక భాగం అయిపోయిందన్నారు. ఎమ్మెల్యే సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శికి అనంతరం నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించడం జరగింది. ఈ కార్యక్రమం లో సిద్ధారెడ్డి మాజీ ఎంపీటీసీ ,సంతోష్ , బి రాజు ,గంగారాం,యాదవురావ్ , జీవన్ ,జగదీష్ ,వినాయక్ ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ స్కూల్లో ఆదివారం నాడు బాన్సువాడ సబ్ కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు విద్యార్థులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను విద్యార్థులు కలిగి తెలుసుకున్నారు సబ్ కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మంచి చదువులు చదువుకొని ఉన్నంత స్థాయికి ఎదగాలని సబ్ కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ ఐ అంజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

**అక్షర విజేత విజేత నందిపేట్...** నందిపేట మండలం తల్వేద గ్రామంలో పేకాట స్తావరం పై సిపి కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి నిర్వహించారు విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారని వారిపై దాడి నిర్వహించి పట్టుకోవడం జరిగింది టాస్ఫోర్స్ పోలీసులు పేకాట నిందితులను అరెస్టు చేసి పేక ముక్కలు మరియు 15,100 నగదు,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ముగ్గురు పేకాటరాయులను అరెస్టు చేసి స్థానిక నందిపేటపోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.



# వడ్డెపల్లి విగ్నేష్ యూత్ ఉత్సవ కమిటీ గణేష్ నిమజ్జనం

**-గణేష్ లడ్డూ వేలం పాడి 45 వేలకు దక్కించుకున్న భక్తులు**

**-వినాయకుడి నిమజ్జన యాత్రలో కోలాటం ఆడిన మహిళలు, చిన్నారులు**

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండల పరిధిలోని వడ్డెపల్లి విగ్నేష్ యూత్ ఉత్సవ కమిటీ గణేష్ నిమజ్జన కార్యక్రమం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటతో పాటు కాయిన్స్, స్వామి వారి పంచ వేలంపాట నిర్వహించారు. విగ్నేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలొ ముక్కగల్ల పోచయ్య 16 వేలకు, బీరంగుడ రాజు 13 వేల 5 వందలకు, గౌడెల్లి భిక్షపతి కొనుగోలు చేశారు. కాయిన్స్ స్వామివారి పంచ ముక్కగల్ల సంజీవ దక్కించుకున్నారు. 16 రోజుల పాటు పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. మహిళలు కోలాటాలు, చిన్నారులు నృత్యాలతొ సందడి చేశారు. అంతకు ముందు చిన్నారులు ఉట్టి కొట్టి కొద్ది సేపు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో



స్థానిక మాజి సర్పంచ్ ముక్కగల్ల స్వరూప, మాజి ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, మచ్చ దేవేందర్ గౌడ్ , తెలంగాణ జాగృతి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దండు ప్రవీణ్ రావు, సీనియర్ జర్నలిస్టులు ముక్కగల్ల యాదన్న, రాజు, బి ఆర్ ఎస్ నాయకులు రియాజ్, శేఖర్ రావు విజ్ఞేష్ యూత్ సభ్యులు కొనింటి తరుణ్, గౌడెల్లి నాగరాజు హరి, మిక్కగల్ల సుదర్శన్, ముక్కగల్ల రాఖీ మరియు భారీ ఎత్తున గ్రామస్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com